TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 170 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . శనివారం 16 మే 2026 వెల 4:00

## బండి సంజయ్ కు బిగ్ షాక్ ఇచ్చిన కవిత..

# ప్రధాని మోదీకి లేఖ!



**హైదరాబాద్, మే 15 (నిజాయితి):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు టీఆర్ఎస్ అధినేత్రి కవిత బిగ్ షాక్ ఇచ్చారు. బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసు విచారణ పారదర్శకంగా జరగాలంటే ఆయనను మంత్రి వర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు టీఆర్ఎస్ అధినేత్రి కవిత బిగ్ షాక్ ఇచ్చారు. బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసు విచారణ పారదర్శకంగా జరగాలంటే ఆయనను మంత్రి వర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు.

**కేసు దృష్ట్యా మంత్రి స్థాయి పదవిలో కొనసాగడం కరెక్ట్ కాదు**

పెట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి సంజయ్ కుమారుడిపై భారతీయ న్యాయ సంహిత (BNS) మరియు బాలల లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో) కింద ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇలాంటి సున్నితమైన కేసులో ఆయన కొడుకు ఉండటం వలన మంత్రి స్థాయి వ్యక్తి పదవిలో కొనసాగడం వల్ల న్యాయవ్యవస్థ సమగ్రతపై ప్రజల్లో అనుమానాలు ఏర్పడే

3లో

## ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ గుండా చంద్రయ్య మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.



**హైదరాబాద్, మే 16 (నిజాయితి):** ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ గుండా చంద్రయ్య మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వివిధ శాఖలకు స్టాండింగ్ కౌన్సిల్‌గా, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యుడిగా, ప్రభుత్వ న్యాయవాదిగా వారు న్యాయ రంగంలో విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్‌కు చెందిన జస్టిస్ చంద్రయ్య సామాజిక అసమానతలు, మానవ హక్కుల ఉల్లంఘనల వంటి అంశాలపై అనేక చరిత్రాత్మక తీర్పులు వెలువరించినట్లు ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. వారి మరణం న్యాయ వ్యవస్థకు తీరని లోటు అని, జస్టిస్ చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు.

## ధాన్యం బస్తాలను ఎప్పటికప్పుడు లారీల్లోకి ఎత్తించి కేటాయించిన మిల్లులకు పంపించాలి - కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట, మే 16 (నిజాయితి) :** కొనుగోలు చేసిన ధాన్యపు బస్తాలను వెంటనే లారీల్లోకి ఎత్తించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆదేశించారు. శనివారం దామరగిద్ద మండలం బాపన్‌పల్లి ఐకేపీ వరికొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఇంతవరకు కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల ఖాతాలో జమైన డబ్బుల వివరాలు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

## జవహర్‌నగర్ చోరీ కేసు నేపాలీ దంపతులను అరెస్ట్ చేసిన పోలీసులు!



3లో

**హైదరాబాద్, మే 16 (నిజాయితి):** ఎంతో నమ్మకంగా ఇంట్లో పనిమనుషులుగా చేరి యజమానుల నమ్మకాన్ని సంపాదించిన నేపాలీ జంటే ఈ దోపిడీకి సూత్రధారులుగా మారినట్టు విచారణలో వెలుగుచూసింది. ఈ కేసులో నేపాలీ గ్యాంగ్‌కు చెందిన కీలక నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌లోని జవహర్‌నగర్ పరిధిలో సంచలనం రేపిన భారీ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఇంట్లో పనిమనుషులుగా పనిచేస్తూ యజమానుల నమ్మకాన్ని సంపాదించిన నేపాలీ జంటే ఈ దోపిడీకి సూత్రధారులుగా మారినట్టు విచారణలో వెలుగుచూసింది. ఈ కేసులో నేపాలీ గ్యాంగ్‌కు చెందిన కీలక నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కౌకూర్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్ లో నివసిస్తున్న రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), ఆయన భార్య డాక్టర్ విజయలక్ష్మి

## నల్లగొండ సమ్మయ్యకు 2026 హరితమిత్ర ఇంటర్నేషనల్ అవార్డు ప్రకటించిన లూసియానా యూనివర్సిటీ (అమెరికా)

## వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**వరంగల్, మే 16 (నిజాయితి):** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నందుకు గాను 2026 సంవత్సరం లూసియానా యూనివర్సిటీ (అమెరికా) హరితమిత్ర ఇంటర్నేషనల్ అవార్డు ప్రకటించినందుకు శు క్రవారం వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ సమ్మయ్య వృత్తి రీత్యా నెక్కొండ మండల పశు వైద్యం గోపాలమిత్ర గా పని చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా ఏ ఒక్కరి దగ్గర ఏమీ ఆశించకుండా తన సొంత డబ్బులు ఖర్చుపెట్టి మొక్కలను కొనుగోలు చేసే మండల వ్యాప్తంగా మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించబడిన మొక్కలు మండలంలో మహా వృక్షాలుగా ఎదిగి అటు మానవాళికి ఇటు పక్షులకు, జంతువులకు గాలి, నీడ, ఆహారం అందిస్తుండడం గమనార్హం అని అన్నారు. రానున్న భవిష్యత్తు తరాల కోసం పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న సమ్మయ్య సేవలను గుర్తించి 2026 సంవత్సరం కు గాను లూసియానా యూనివర్సిటీ (అమెరికా) వారు హరితమిత్ర ఇంటర్నేషనల్ అవార్డు ప్రకటించడం తెలిసి అవార్డు అందుకుంటున్న సమ్మయ్య ను నెక్కొండ మండల కేంద్రంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కు హరితమిత్ర ఇంటర్నేషనల్ అవార్డుకు ఎన్నిక కావడంతో నెక్కొండ మండలంతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా సమ్మయ్య అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మారుమూల గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన సమ్మయ్య పలు సామాజిక కార్యక్రమాలతో గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవడం గ్రామానికి గర్వకారణం అని డ్యాగల శ్రీనివాస్ కొనియాడారు.

## నెట్టింట హల్‌చల్ చేస్తున్న కేటీఆర్ ఫోన్ కాల్ వీడియో!



3లో

**హైదరాబాద్, మే 16 (నిజాయితి):** తెలంగాణలో ఇటీవల జరిగిన బీఆర్ఎస్ అంతర్గత సమావేశంలో ఓ ఆసక్తికరమైన ఘట్టం చోటుచేసుకుంది. హైదరాబాద్ మహానగర పరిధిలోని ఎస్ఆర్ నగర్‌లో నివసిస్తున్న శ్రావణి అనే సామాన్య మహిళకు ఎదురైన నీటి సమస్యను పరిష్కరించడంలో మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చూపిన చొరవను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు ఎలా అందుబాటులో ఉండాలో చెప్పడానికి తలసాని శ్రీనివాస్ యాదవ్

## హైదరాబాద్ నుండి గోవాకు రైళ్ళు.. ఏపీ, తెలంగాణా ప్రజలు పండుగే...



3లో

**హైదరాబాద్, మే 16 (నిజాయితి):** గోవా వెళ్ళాలి అనుకునే వారికి శుభవార్త. గోవా వెళ్లాలనుకునే తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు రైల్వే శాఖ బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఇకపై వారంలో ఏ రోజు అయినా హైదరాబాద్ నుంచి గోవా వెళ్లేందుకు రైలు సౌకర్యం అందుబాటులో ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే సంతోషకరమైన విషయాన్ని ప్రకటించింది. గోవా వెళ్లేందుకు రైళ్ళు ఇంతకుముందు వారంలో రెండు రోజులు మాత్రమే రైళ్లు ఉండటంతో తేదీలు బట్టి ప్రయాణాలు ప్లాన్

TGTEL/25/A3750 ... నిజమే ...

నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకు వెళ్లే తెలుగు దినపత్రికతో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల వారీగా రిపోర్టర్లు కావలెను వివరాలకు సంప్రదించండి

9441946907

# పాలెంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ

## పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం దోమలను నిర్మూలిద్దాం - డాక్టర్ ప్రియాంక

**బిజినపల్లి, మే 16 (నిజాయితి):** ఈరోజు పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాలెం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక గారు మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ అందరం కలిసి సంగటితంగా డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దాం. దోమలను నిర్మూలించండి దోమ కాటు నుండి రక్షించుకోండి అనే నినాదంతో ఈ సంవత్సరం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం (డ్రై డే) పొడి దినంగా పాటించి నీటి నిల్వలు అన్ని శుభ్రపరచి ఆరబెట్టి మరలా నీరు నిప్పుకోవాలని సూచించారు అదేవిధంగా ఇంటి చుట్టుముట్టు మరియు పరిసరాలు మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని ఇంటిలోకి దోమలు రాకుండా దోమతెరలు ఆల్ అవుట్ కిటికీలకు జాలీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరు దోమలు పుట్టకుండా పుట్టకుండా చూసుకునే బాధ్యత సమాజం పైన ఉన్నదని ఇంట్లో ఉన్న కూలర్ లోని నీటిని ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకోవాలని కొబ్బరి బొండాలు వాడి పడేసిన పాత టైర్లు పూల కుండీలు డ్రమ్ములు కుండలు హౌజులు ప్రతి మంగళవారం మరియు శుక్రవారం టీం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బాదం రాజేశ్వర్ కుమార్ హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ఏఎన్ఎం గజవర్ధన్ అమ్మ ఆశా వర్కర్లు జయమ్మ వరలక్ష్మి విజయ లీల గ్రామపంచాయతీ సిబ్బంది ఈవో జై శ్రీనివాసులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# ధరలు తగ్గించాలని అచ్చంపేటలో సిపిఐ నిరసన

**అచ్చంపేట, మే 16 (నిజాయితి):** సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా పెంచిన పెట్రోల్ డీజిల్ ధర తగ్గించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణలో నిరసన తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మారేడు శివశంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మోడీ మొన్న జరిగిన ఐదు రాష్ట్రా ఎన్నికలలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధర పెంచనని ప్రజలకు చెప్పడం జరిగింది ఎన్నికల అయిపోయినంక హైదరాబాద్ వచ్చి గ్యాస్ వాడకం తగ్గించండి పెట్రోల్ వాడకం తగ్గించండి బంగారం కొనొద్దు చెప్పడం జరిగింది కానీ హైదరాబాదు నుండి ఢిల్లీకి పోయినంక మూడు రోజులకే డిజిలిపెట్రోల్ గ్యాస్ రేట్లు పెంచడం జరిగింది, రోజువారి ఆటో నడుపుకుంటే ఆటో కార్మికుడు ఆటో నడపకపోతే బతికేయట్లా ఫ్రీ బస్సులు పెట్టి పెట్టడం వలనఆటో కార్మికులకి కనీసం రోజు కనీస వేతనం దొరకడం లేదు కష్టమవుతుంది కానీ డీజిల్ రేటు పెరిగితే ఆటో కార్మికులు ఎట్లా బతుకు డీజిల్ రేటు పెరిగితే పెట్రోల్ రేటు పెరిగితే ప్రతి ఒక్క వస్తువు ధరపెరుగుతుంది ఎన్నికల ముందు ఒక మాట చెప్పి ఎన్నికలు అయిపోయినాక ప్రజల మీద అధిక ధరలేసి ప్రజలను నానా ఇబ్బందులు పెట్టడం ఇది న్యాయమేనా వెంటనే పెరిగిన డీజిల్ పిట్రోల్ ధర గ్యాస్ ధర తగ్గించి ప్రజలను ఆదుకోవాలని సిపిఐ పార్టీ హెచ్చరిస్తుంది, ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సంఘం జిల్లా నాయకురాలు నర్రా తిరుపతమ్మ, ఆదం అలివేల, బాలచంద్రమ్మ రేణుక, సత్యం,శంకర్ తదితరులు పాల్గొన్నారు,




# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి,

- వైభవంగా విద్యా వారోత్సవాలు, విద్యా వారోత్సవాల్లో మెరిసిన విద్యార్థుల ప్రతిభ,
- గ్రామీణ విద్యార్థుల్లో అపార ప్రతిభ ఉంది, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు,
- బహుమతులు అందజేసిన, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,.

**నాగర్‌కర్నూల్, మే 16 (నిజాయితి):** విద్యార్థులు పాఠ్యపుస్తకాలలోని విషయాలను మాత్రమే నేర్చుకోవడం సరిపోదని, జీవితంలో విజయవంతం కావాలంటే ఇతర రంగాల్లో కూడా చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉందని, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, వేదికపై మాట్లాడే ధైర్యం మరియు కళాత్మక ప్రతిభను పెంపొందిస్తాయని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాలను విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అత్యంత వైభవంగా జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, విద్యా ప్రదర్శనలు, ప్రతిభా ప్రదర్శనలతో సభా ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు స్వాగత నృత్యాలు, జానపద కళారూపాలు, దేశభక్తి గీతాలు, సామాజిక సందేశాలతో కూడిన నాటికలను ప్రదర్శించి అతిథులను అలరించారు. విద్యార్థులు రూపొందించిన టిఎల్ఎం ను తిలకించి, విద్యార్థుల ప్రతిభను చూసి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాంస్కృతిక, క్రీడా, సృజనాత్మక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి విద్యా వారోత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని, భవిష్యత్ సమాజ నిర్మాణంలో విద్యార్థులే ప్రధాన శక్తిగా నిలుస్తారని, అందుకే వారిలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. డిజిటల్ విద్య, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, మౌలిక వసతుల అభివృద్ధి, ఆంగ్ల మాధ్యమ బోధన వంటి చర్యల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారిని ఉన్నత లక్ష్యాల దిశగా నడిపించాలని సూచించారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం విద్యతో పాటు నైతిక విలువలు కూడా ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని కృషి చేస్తే తప్పకుండా విజయం సాధించగలడని ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగగల సామర్థ్యం కలిగి ఉన్నారని, వారికి సరైన మార్గదర్శకత్వం లభిస్తే దేశానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.

విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, సైన్స్ ప్రదర్శనలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు, మెడల్స్, బహుమతులు అందజేశారు. బహుమతులు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, నోడల్ అధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, నూరుద్దీన్, వెంకటయ్య మురళీధర్ రెడ్డి శోభారాణి, షర్ఫుద్దీన్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నాగేశ్వర్ రావు, వివిధ మండలాల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం - కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## అచ్చంపేట రైతుల సమస్యలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

## ● ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

**అచ్చంపేట, మే 16 (నిజాయితి):** శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. రైతుల నుంచి కొనుగోలు జరుగుతున్న ధాన్యం నాణ్యత, తూకాల విధానం, రికార్డుల నిర్వహణ, నిల్వ సదుపాయాలు, హమాలి మరియు రవాణా ఏర్పాట్లపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను తెలుసుకున్నారు. హమాలి కొరత, రవాణా ఆలస్యం వంటి సమస్యలను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ �.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గింజకు సరైన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి లేకుండా త్వరితగతిన ధాన్యం స్వీకరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా తూకాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితత్వంతో వ్యవహరించాలని, రైతుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకత పాటించాలని సూచించారు.

రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా ధాన్యం కొనుగోలు పూర్తైన వెంటనే సంబంధిత ప్రక్రియలు పూర్తి చేసి వారి బ్యాంకు ఖాతాల్లో త్వరితగతిన డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే కొనుగోలు కేంద్రంలో రైతులకు తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు, విశ్రాంతి ఏర్పాట్లు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని, పరిశీలన సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను కూడా పరిశీలించి, అన్ని వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, ధాన్యం నిల్వ విషయంలో నాణ్యత దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రవాణా ప్రక్రియ వేగవంతంగా ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



## విద్యార్థులు కళా రంగాల్లోనూ ప్రతిభ చాటాలి.

# సృజనాత్మకతతో కళల్లో రాణింపు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జోగులాంబ/గద్వాల, మే16 (నిజాయితి) :** విద్యార్థులు చదువుతోపాటు కళా రంగాల్లోనూ ప్రతిభ చాటాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో శనివారం ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ డే కార్యక్రమాలను ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ రంగంలో రాణించాలన్న సృజనాత్మకతను అలవర్చుకోవాలని, నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలన్నారు. విద్యార్థులతోపాటు పలువురు ఉపాధ్యాయులు తయారుచేసిన క్రాఫ్ట్, ఆర్ట్ వస్తువులు అలంకరణకు, కానుకలుగా ఇచ్చేందుకు కూడా వినియోగించవచ్చన్నారు. విద్యార్థులు నృత్య, నాటక ప్రదర్శనలతో పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయా కళల్లో రాణించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారులు మైఖేల్, ప్రసాద్, జ్యోతి, కర్రెప్ప, వివిధ మండలాల విద్యాధికారులు, పలువురు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి సహాయాకులకు అన్నప్రసాద పంపిణీ

## నాగర్‌కర్నూల్ పూజారి బూర్గుల నరసింహారావు సేవాతత్పరత

**నాగర్‌కర్నూల్, మే 16 (నిజాయితి) :** జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కు చెందిన బూర్గుల నరసింహారావు 2014 నుండి ప్రతి నెలలో ఒకరోజు రోగి సహాయకులకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.దత్త జయంతి,కార్తీక పౌర్ణమి, అమావాస్య,పౌర్ణమి ప్రత్యేక రోజులలో తప్పనిసరిగా నెలలో ఏదైనా ఒక రోజు 150 మందికి రోగి సహాయకులకు అన్నప్రసాదం,స్వీట్లు,మజ్జిగ,పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈరోజు వైశాఖ అమావాస్య పురస్కరించుకొని శనీ వారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ ,మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహతి,తులసి శర్మ , ఆదర్శ శర్మ, మల్లికార్జున్, రాము,గురునాథ్ గౌడ్, హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# మద్దూరు వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**నారాయణపేట, మే 16 (నిజాయితి) :** నారాయణ పేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలను చూసి మిల్లులకు తరలించాలని ఆదేశించగా, దొడ్డు రకం వడ్లు ఎక్కువగా ఉన్నాయని, కోస్గి ధనలక్ష్మి రైస్ మిల్లు యజమాని బస్తాలను పంపించ వద్దు అని చెప్పి కేవలం కోస్గి మండలానికి చెందిన కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే బస్తాలను మాత్రమే మిల్లుకు తెప్పించుకుంటున్నారని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారికి ఫోన్ చేసి మాట్లాడి మద్దూరు కేంద్రానికి చెందిన ధ్యానం బస్తాలను మిల్లు లో దించుకునేలా చూడాలని ఆదేశించారు. కేంద్రానికి ఇంతవరకు 16 వేల బస్తాలు విక్రయానికి వచ్చాయని, ఇంకా 5 నుంచి 7 వేల బస్తాలు వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు తహసిల్దార్ మహేశ్, పుర కమిషనర్ శ్రీకాంత్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



TGTEL/25/A3750 ... నిజమే ...
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# ధరలు అదుపు చేయలేని దద్దమ్మ ప్రభుత్వం కేంద్రంలో పాలిస్తున్నది

## మోడీ హాయంలో కార్పొరేట్లు పెట్టుబడిదారులు లాభాలు అర్జిస్తున్నారు

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె కేశవులు గౌడ్

**తెల్కపల్లి, మే 16 (నిజాయితి):** ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని కార్పొరేట్ దోపిడిదారులకు అనుకూలంగా ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె కేశవులు గౌడ్ నిన్న కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ పై మూడు రూపాయల చొప్పున ధరలు పెరిగాయని ఈ ధరల పెరుగుదల సామాన్యులపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని కె కేశవులు గౌడ్ విమర్శించారు. శనివారం నాడు పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ సిపిఐ తెల్కపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు ప్రజలను కార్యకర్తలు నిర్దేశించి ఆయన మాట్లాడారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దోపిడి వర్గాలకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని దాని ఫలితంగానే వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజలు తిరుగుబాటు వైపు రాకుండా మతాన్ని కులాన్ని జైశ్రీరామ్ నినాదాలతో పక్కదారి పట్టించే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన విమర్శించారు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ.ఎన్నికలకు ముందు ప్రజలకు చాలా హామీలు



ఇచ్చారు.ఏ ఒక్క హామీ అమలు చేయలేదని శంకర్ గౌడ్ మండిపడ్డారు అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పైన చేస్తున్న యుద్ధం వల్ల పెట్రోల్ డీజిల్ వంటగ్యాస ధరలు పెరుగుతున్నాయని దీనిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దేశామోని ఆంజనేయులు సిపిఐ మండల సహాయక కార్యదర్శి నరేందర్ రెడ్డి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విష్ణు పెద్దపల్లి శాఖ కార్యదర్శి బుగ్గ స్వామి రావిపాకుల శాఖ కార్యదర్శి విష్ణు బంగారయ్య సుల్తాన్ నారాయణ లాలు శేఖర్ రెడ్డి మాసన్న కృష్ణయ్య వి నరేందర్ రెడ్డి సుల్తాన్ వెంకటయ్య ఉషన్న తదితరులు పాల్గొన్నారు

# నెట్టింట హల్‌చల్ చేస్తున్న కేటీఆర్ ఫోన్ కాల్ వీడియో!

మొదటి పేజీ తరువాయి

వ్యవహరించిన తీరే నిదర్శనమని కేటీఆర్ కొనియాడారు.


**అసలేం జరిగిందంటే?** ఎస్ఆర్ నగర్ ప్రాంతంలో తీవ్రమైన నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న శ్రావణి అనే మహిళ తన సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక గూగుల్‌లో వెతికి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఫోన్ నంబర్‌ను కనుక్కుంది. ఏ మాత్రం సంకోచించకుండా ఆమె నేరుగా తలసానికి ఫోన్ చేసి తన కాలనీలోని నీటి కష్టాలను వివరించింది. లీడర్లు ఫోన్లు ఎత్తరు అనే అపోహను పటాపంచలు చేస్తూ.. తలసాని వెంటనే ఆమె ఫోన్ కాల్‌కు స్పందించారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న తలసాని.. తక్షణమే తన పీఏను అలర్ట్ చేసిన కేవలం గంటన్నర వ్యవధిలోనే సదరు మహిళ ఇంటికి వాటర్ ట్యాంకర్‌ను పంపించి నీటి సమస్యను తీర్చారు.

ఈ నాయకత్వ లక్షణాలు, తలసాని సమయస్ఫూర్తిని పార్టీ శ్రేణులకు వివరించే క్రమంలో కేటీఆర్ స్వయంగా ఆ మహిళకు ఫోన్ చేశారు. సమావేశం జరుగుతుండగానే స్పీకర్ ఆన్ చేసి కేటీఆర్ సదరు మహిళ శ్రావణితో మాట్లాడారు. తలసానికి ఫోన్ చేసినప్పుడు ఏం జరిగింది? ఎంతసేపట్లో వాటర్ ట్యాంకర్ వచ్చింది? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. గూగుల్‌లో నంబర్ వెతికి ఫోన్ చేయగానే ఎమ్మెల్యే స్పందించి గంటన్నరలోనే నీళ్లు పంపించారని ఆ మహిళ కేటీఆర్‌కు వివరించింది. దీనికి సంబంధించిన ఫోన్ కాల్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా హల్‌చల్ చేస్తోంది. ఓ సామాన్యురాలి సమస్యపై స్పందించిన విధానం, దాన్ని కేటీఆర్ అభినందించిన తీరు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ విషయమై కేటీఆర్ సదరు మహిళతో ఫోన్‌లో మాట్లాడిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# హైదరాబాద్ నుండి గోవాకు రైళ్ళు..

## ఏపీ, తెలంగాణా ప్రజలకు పండుగే...

మొదటి పేజీ తరువాయి



చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ ఇబ్బంది తొలగిపోయింది.గతంలో హైదరాబాద్ నుంచి గోవా వెళ్లాలంటే కాచిగూడ-యలహంక ఎక్స్‌ప్రెస్ (17603) ద్వారా గుంతకల్ వద్ద బోగీలు మార్చుకోవాల్సి వచ్చేది. దీంతో సమయం వృథా అవుతూ, ప్రయాణం అసౌకర్యంగా ఉండేది. 2024 అక్టోబర్‌లో సికింద్రాబాద్-వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ (17039) ప్రారంభమై నేరుగా గోవా చేరుకునే అవకాశం వచ్చింది.

హైదరాబాద్ నుంచి గోవాకు వారంలోని ప్రతి రోజూ రైలు సర్వీసులు అయితే ఈ రైలు వారంలో ప్రతీ బుధవారం, శుక్రవారం మాత్రమే నడుస్తూ ఉంది. ఈ లోటును తీర్చడానికి రైల్వే శాఖ కొత్త చర్యలు చేపట్టింది. సికింద్రాబాద్-బెలగావి మధ్య కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. ఇప్పుడు హైదరాబాద్ నుంచి గోవాకు వారంలోని ప్రతి రోజూ రైలు సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ప్రతీ బుధవారం మరియు శుక్రవారం సికింద్రాబాద్ - వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ నేరుగా గోవా వరకు వెళ్తుంది. మంగళవారం జస్డీ - వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్/చర్లపల్లి నుంచి ప్రారంభమై వెళ్తుంది. పర్యాటకులకు ప్రతీరోజూ రైళ్ళు ఉండటం హ్యాపీ న్యూస్ సోమవారం, గురువారం, శనివారం బెలగావి ఎక్స్‌ప్రెస్ రైళ్లు (లోండా స్టేషన్ వరకు). లోండా నుంచి గోవాకు ప్రైవేటు వాహనాలు సులభంగా అందుబాటులో ఉంటాయి. గోవా సందర్శకుల్లో సుమారు 20 శాతం మంది తెలుగు రాష్ట్రాలకు చెందినవారే. ప్రతి సంవత్సరం దాదాపు 16 లక్షల మంది తెలుగు ప్రజలు గోవా వెళ్తున్నారని లెక్కలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ చేపట్టిన ఈ కొత్త సర్వీసులు పర్యాటకులకు పెద్ద ఊరటనిస్తున్నాయి.

# బండి సంజయ్ కు బిగ్ షాక్ ఇచ్చిన కవిత..

# ప్రధాని మోదీకి లేఖ!

మొదటి పేజీ తరువాయి

న్యాయవ్యవస్థ సమగ్రతపై ప్రజల్లో అనుమానాలు ఏర్పడే ప్రమాదం ఉందని కవిత హెచ్చరించారు. ప్రధాని మోదీ తక్షణ కర్తవ్యమిదే దేశంలో మైనర్ల రక్షణ కన్నా రాజకీయ ప్రయోజనాలు ఎక్కువ కాదన్నారు. బాధితురాలికి పూర్తి న్యాయం అందాలంటే, ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజల నమ్మకం కాపాడాలంటే విచారణలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండకూడదు అని లేఖలో కవిత పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిబద్ధత, నైతిక విలువలను కాపాడటం ప్రధాని మోదీ తక్షణ కర్తవ్యమని కవిత గుర్తు చేశారు.



కేంద్ర మంత్రి వర్గం నుంచి తొలగించాలని కవిత డిమాండ్

కేసు విచారణ పూర్తయ్యే వరకు బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి వర్గం నుంచి తొలగించాలని కవిత డిమాండ్ చేశారు. ఇలా చేయడం ద్వారా దర్యాప్తు ఏ విధమైన ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా జరుగుతుందని ఆమె వివరించారు. బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసు ఇప్పటికే సోషల్ మీడియాలో తీవ్ర చర్చలకు దారితీసింది. హైదరాబాద్ పోలీసులు ఈ కేసును సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కవిత రాసిన ఈ లేఖపై ప్రధాని మోదీ ఎలాంటి చర్య తీసుకుంటారనే దానిపై రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# జవహర్‌నగర్ చోరీ కేసు నేపాలీ దంపతులను అరెస్ట్ చేసిన పోలీసులు!

మొదటి పేజీ తరువాయి

(58) ఇంట్లో మమత, రమేశ్ అనే నేపాలీ దంపతులు గృహ సహాయకులుగా పనిచేస్తున్నారు. యజమానుల విశ్వాసాన్ని పూర్తిగా పొందిన ఈ జంట ఈ నెల 12న పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఇంటి యజమానులను కోరింది. అయితే అదే వేడుక పేరుతో తమ సహచరులను రహస్యంగా ఇంట్లోకి రప్పించినట్లు పోలీసులు గుర్తించారు. అర్ధరాత్రి తర్వాత మమత, రమేశ్ తమ గ్యాంగ్ సభ్యులతో కలిసి ఇంట్లో ఉన్న దంపతులను కట్టేసి దోపిడీకి పాల్పడ్డారు. నిందితులు సుమారు 75 తులాల బంగారం, 20 కిలోల వెండి, రూ.30 వేల నగదు, 3 వేల అమెరికన్ డాలర్లను అపహరించి పరారయ్యారు. ఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన వారిలో మమత, రమేశ్‌తో పాటు సబీనా అనే మహిళ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి దోచుకున్న బంగారం, వెండి, నగదును స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ గ్యాంగ్ పనిచేసినట్లు విచారణలో బయటపడింది. ఈ గ్యాంగ్ ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి నేరాలకు పాల్పడిందా అనే కోణంలో పోలీసులు మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో

# ఐథోల్ గ్రామ పంచాయతీలో సురక్షిత్ బచ్పన్ - సురక్షిత్ భవిష్య

## సురక్షితమైన బాల్యం - సురక్షితమైన భవిష్యత్తు అనేది పిల్లల హక్కు

### నాగర్‌కర్నూల్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ శ్రీమతి ఏ శ్రీదేవి






**నాగర్‌కర్నూల్, మే 16 (నిజాయితి):** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో ఐథోల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సురక్షిత్ బచ్పన్ - సురక్షిత్ భవిష్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి ఏ శ్రీదేవి సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ గారు హాజరై మాట్లాడుతూ సురక్షిత్ బచ్పన్ - సురక్షిత్ భవిష్య" (సురక్షితమైన బాల్యం - సురక్షితమైన భవిష్యత్తు) అనేది పిల్లల హక్కుల పరిరక్షణ, భద్రత, మరియు వారికి ఉజ్వల భవిష్యత్తును అందించే దిశగా భారత ప్రభుత్వం, మరియు వివిధ స్వచ్ఛంద సంస్థలు చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమం అన్నారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్యమైన ఉద్దేశ్యాలు: పిల్లలను లైంగిక వేధింపులు, హింస, మరియు బాల కార్మిక వ్యవస్థ నుండి రక్షించడం.ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్యను మరియు పోషకాహారాన్ని అందించడం.బాల్య వివాహాలు మరియు బాలల అక్రమ రవాణా వంటి సామాజిక రుగ్మతలపై సమాజానికి అవగాహన కల్పించడం. పిల్లల హక్కులను కాపాడటానికి రాజ్యాంగపరమైన మరియు చట్టపరమైన రక్షణలు ఉన్నాయి. వీటి ద్వారా పిల్లలకు జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, రక్షణ పొందే హక్కు మరియు సమాజంలో భాగస్వామ్యం అయ్యే హక్కు లభిస్తాయి అన్నారు.మీ పరిసర ప్రాంతాల్లో పిల్లలకు ఏదైనా సమస్య ఎదురైతే లేదా వారు ప్రమాదంలో ఉన్నారని భావిస్తే, అత్యవసర సహాయం కోసం టోల్-ఫ్రీ నంబర్ 1098 కు కాల్ చేయవచ్చు అన్నారు.ఇది పిల్లల అత్యవసర సహాయానికి 24/7 అందుబాటులో ఉండే జాతీయ టోల్-ఫ్రీ నంబర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో రవికాంత్ రావు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జి. పవన శేష సాయి గవర్నమెంట్ లాయర్, గ్రామ సర్పంచ్ సంధ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుఖజీవన్, గ్రామ పూజారి హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు జారీ – స్నేహితులు, బంధువుల ఇళ్లపై నిఘా



**హైదరాబాద్ :** తెలంగాణలో సంచలనం సృష్టించిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతం చేశారు. పరారీలో ఉన్న బండి భగీరథ్ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. అతను దేశం దాటి పోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అతని ఫోన్ కాల్ డేటా ఆధారంగా బంధువులు, స్నేహితుల ఇళ్లపై పోలీసులు నిఘా పెట్టారు. భగీరథ్ కోసం 5 బృందాలు గాలిస్తున్నాయి. బంజారాహిల్స్‌లోని అతని తండ్రి నివాసానికి వెళ్లిన ఓ బృందం గంటపాటు తనిఖీలు చేసింది. అనంతరం అక్కడి నుంచి పోలీసులు వెళ్లిపోయారు. జూబ్లీహిల్స్, బంజా రాహిల్స్‌లోని సన్నిహితులు బంధువుల ఇళ్లల్లో మరో మూడు బృందాలు నిఘా పెట్టాయి. వీటితో పాటు కరీంనగర్‌లో మరో బృందం గాలిస్తోంది. ఉదయం నుంచి బండి భగీరథ్ లొంగిపోతారని ప్రచారం సాగింది. సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం వద్ద, పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్ వద్ద పోలీసులు బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆందోళనకర పరిస్థితులు ఏర్పడవద్దనే కోణంలోనే బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంలో తీవ్రంగా పరిగ ణిస్తోంది. మరోరోజు విచారణ కు వస్తా : ఈనెల 12 న బండి భగీరథ్ హై కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. అదే రోజు పేట్ బషీరాబాద్ పోలీసు లు బుధవారం స్టేషన్‌కు రావాలని నోటీసులు జారీచేశారు. వీటికి బండి భగీరథ్ గైర్హాజరయ్యా రు. తరువాత మరోసారి విచారణకు హాజరవుతానని పేట్ బషీరాబాద్ పోలీసులకు మెయిల్ పంపారు. విచారణకు పూర్తిగా సహకరి స్తామని మెయిల్?లో వెల్లడించారు. ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేము : పోక్సో కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ బండి భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీ దేవి శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి దాదాపు అర్ధరాత్రి 12 గంటల వరకు విచారణ చేపట్టారు. ఇరుపక్షాల న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం బాలిక వాంగ్మూలం పరిశీలించిన తర్వాత ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని న్యాయమూర్తి స్పష్టం చేశారు. పారిపోవడం సరైన పద్ధతి కాదు : మరోవైపు ఇదే కేసు గురించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బండి సంజయ్? తీరు నైతికంగా సరైనది కాదని పేర్కొన్నారు. నేరారోపణలు వచ్చేసరికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు పారిపోవడం సరైన పద్ధతి కాదని వెల్లడించారు. త్వరగా అతడిని అప్పగించాలని కోరారు. ఈ పరిణామాల తరువాత పోలీసులు ఇవాళ బండి భగీరథ్‌పై లుక్ ఔట్ నోటీసులు జారీచేశారు.


# బోరుబావిలో పడ్డ మనవడిని రక్షించి.. తాత మృతి





**నల్లగొండ, మే 16:** మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. నాలుగేళ్ల బాలుడు ప్రమాదవశాత్తు బోరుబావిలో పడ్డాడు. విషయం తెలిసిన వెంటనే బాలుడి తాత వెంకన్న అక్కడకు చేరుకుని చిన్నారిని రక్షించేందుకు బోరుబావి లోకి దిగాడు. ఈ క్రమంలో బోరుబావిలో వెంకన్న తలకిందులుగా ఇరుక్కుపోయాడు. దీంతో స్థానికుల సమాచారం మేరకు పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. పోలీసు బృందం ఎంతో శ్రమించి తాత, మనవడిని బయటకు తీశారు. వెంటనే ఇద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే బోరుబావిలో తలకిందులుగా ఇరుక్కోవడంతో ఊపిరాడక వెంకన్న తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బోరుబావులను సరిగా మూయకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనవడిని రక్షించబోయి తాత ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ప్రాణాల మీదకు తెచ్చిన ప్రభుత్వాస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం



**సిద్ధిపేట, మే 16:** సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం బయటపడింది. గత నెల(ఏప్రిల్) 14న రామాయంపేటకు చెందిన నందిని డెలివరీ కోసం సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. ఆపరేషన్ చేసిన తర్వాత బ్లీడింగ్ ఎక్కువ అవుతోందని డాక్టర్ సింధూరి కాటన్ పెట్టారు. అయితే కాటన్ తొలగించేందుకు మళ్లీ రావాల్సి ఉంటుందని పేషెంట్‌కు చెప్పడం మర్చిపోయారు డాక్టర్. దీంతో నెల రోజులుగా నందిని శరీరంలో కాటన్ అలాగే ఉండిపోవడంతో ఇన్ఫెక్షన్‌తో ఆమె అనారోగ్యానికి గురైంది. రోజు రోజుకు ఆరోగ్యం క్షీణిస్తుండటంతో నందిని ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లింది. దీంతో ప్రభుత్వ డాక్టర్ చేసిన నిర్వాకం బయటపడింది. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చిందని ప్రైవేటు ఆస్పత్రి డాక్టర్ తేల్చి చెప్పారు. దీంతో నందిని కుటుంబసభ్యులు షాక్‌కు గురయ్యారు. వెంటనే సిద్ధిపేట ప్రభుత్వాస్పత్రికి వెళ్లిన నందిని కుటుంబసభ్యులు, బంధువులు.. వైద్యుల నిర్లక్ష్యంపై నిలదీస్తూ ఆందోళనకు దిగారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల తీరుపై బాధితులు, పేషెంట్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# జూన్ 15 నుంచి తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ




**హైదరాబాద్ :** ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం, అర్హులకు చోటు కల్పించడమే సర్ (ఎస్ఐఆర్) ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 ఏళ్ల తర్వాత సర్ ప్రక్రియ జరగబోతున్నారు. వచ్చే 15 నుంచి ప్రారంభమయ్యే సర్ ప్రక్రియ వివరాలను ఆయన హైదరాబాద్‌లో వెల్లడించారు. ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ : తెలంగాణ రాష్ట్రంలో వచ్చే నెల 15 నుంచి సర్ ప్రక్రియ మొదలవుతుందని సుదర్శన్ రెడ్డి తెలిపారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తారని వివరించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటర్‌కు రెండేసి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశముందని తెలిపారు. అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యం : ఓటరు జాబితా డ్రాఫ్ట్‌ను రాజకీయ పార్టీలకు ఇవ్వడంతో పాటు వెబ్‌సైట్‌లోనూ పెడతామన సీఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపవచ్చని, అభ్యంతరాలు పరిశీలించాక అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని పేర్కొన్నారు. ఓటర్ జాబితాలో అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యమని వెల్లడించారు. వెబ్‌సై ట్ ద్వారా ఎన్యుమరేషన్ : బీఎల్ వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యు మరేషన్ ఫామ్‌లు ఇస్తారని సీఈ వో తెలిపారు. ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని, ఒకటి పూర్తి చేసి మళ్లీ బీఎల్‌వోలకు ఇవ్వాలని అన్నా రు. ఇంకో ఎన్యుమరేషన్ ఫామ్ ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్ ఫామ్‌గా ఉంచుకోవచ్చని చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకు నే అవకాశం ఉందని, వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ లోనూ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నా రు. పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు సేకరిం చి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత మళ్లీ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ జరగబోతుందని తెలిపారు. “వచ్చే నెల 15 నుంచి రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ మట్నదలవుతుంది. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తాం. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ఒకటి పూర్తి చేసి మళ్లీ మాకు ఇవ్వాలి. ఇంకో ఎన్యుమరేషన్ ఫామ్‌ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్‌ఫామ్‌గా ఉంచుకోవచ్చు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపవచ్చు. అభ్యం తరాలు పరిశీలించాక అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తాం”

# ఉప్పల్ ఐపీఎల్ మ్యాచ్ క్రేజ్ క్రికెట్ అభిమానలకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక



**హైదరాబాద్ :** హైదరాబాద్ వేదికగా జరగబోయే ఐపీఎల్ మ్యాచ్‌లకు సంబంధించి క్రికెట్ అభిమానుల్లో ఉన్న విపరీతమైన క్రేజ్‌ను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ముఖ్యంగా ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 22న జరగనున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ , రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య పోరుకు నగరంలో ఊహించని డిమాండ్ ఏర్పడింది. విరాట్ కోహ్లీ, అభిషేక్, క్లాసెన్, ప్యాట్ కమిన్స్ వంటి స్టార్ ఆటగాళ్ల మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడాలనే అభిమానుల ఉత్సాహాన్ని ఆసరాగా చేసుకుని.. సైబర్ కేటుగాళ్లు నకిలీ యాప్‌లు, మోసపూరిత వెబ్‌సైట్ల ద్వారా పెద్ద ఎత్తున దోపిడీకి తెరలేపారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ క్రికెట్ ప్రియులకు హెచ్చరికలు జారీ చేస్తూ ట్విట్టర్ ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఫేస్‌బుక్, ఎక్స్ , ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల వేదికగా ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ఆకర్షణీయమైన ప్రకటనలు దర్శనమిస్తున్నాయి. ఐపీఎల్ అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన డిస్ట్రిక్ట్ యాప్‌ను అచ్చం పోలిన రంగులు, లోగోలు, డిజైన్లతో కూడిన నకిలీ యాప్‌లు, క్లోన్ వెబ్‌సైట్లను ఈ కేటుగాళ్లు సృష్టించారు. గూగుల్ ప్లే స్టోర్ లేదా అనధికారిక ఏపీకే ఫైల్స్ ద్వారా వీటిని డౌన్‌లోడ్ చేసుకునేలా లింకులు పంపుతున్నారు. కేవలం నిమిషాల వ్యవధిలోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చునని పైగా తక్కువ ధరకే ప్రీమియం స్టాండ్ టికెట్లు ఇస్తామంటూ భారీ ఆఫర్లతో అమాయక క్రికెట్ ప్రియులను ఊరిస్తు న్నారు. ఈ నేపథ్యంలో సీపీ సజ్జనార్ తన అధికారిక ట్విట్టర్ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్‌లో ఈ మోసాల వెనుక ఉన్న అసలు రంగును బయటపె డుతూ హెచ్చరికలు జారీ చేశారు. ‘ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగ౹చేసిన ట్వీట్‌లో ఈ మోసాల వెనుక ా ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ప్రకటనలు దర్శనమి స్తున్నా యి. అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన డిస్ట్రిక్ట్ యాప్‌ను పోలిన రంగులు, లోగోలతో ఉన్న నకిలీ యాప్‌లను సృష్టించి, తక్కువ ధరకే టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తు న్నారు. అచ్చం అసలు యాప్‌ను తలపించేలా ఉన్న ఈ నకిలీ లింకులను క్లిక్ చేసి టికెట్లు బుక్ చేసుకుంటే మీ సొమ్ము గల్లంతవ్వడం ఖాయం. పేమెంట్ చేసిన తర్వాత టికెట్లు రాకపోగా.. మీ బ్యాంకింగ్ వివరాలు కూడా సైబర్ నేరగాళ్ల పరమయ్యే ప్రమాదం ఉంది. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికారిక లింకులను నమ్మి మోసపోవద్దు. ఇలాంటి ఫేక్ యాప్‌లు, వెబ్‌సైట్స్ పట్ల నిఘా ఉంచాం. ఎవరైనా ఇటువంటి ఫేక్ యాప్స్ లేదా వెబ్‌సైట్ల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. మీ కష్టార్జితాన్ని కేటుగాళ్ల పాలు చేయకుండా అప్రమత్తంగా ఉండాలని క్రికెట్ ప్రియులకు విజ్ఞప్తి చేస్తున్నాం.’ అని సజ్జనార్ ట్వీట్ చేశారు. మ్యాచ్ చూడాలనే మితిమీరిన ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికారిక లింకులను, బ్లాక్ మార్కెట్ టికెట్ల ప్రకటనలను నమ్మి ఎవరూ మోసపోవద్దని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఫేక్ యాప్స్, అనుమానాస్పద వాట్సాప్ ఫార్వర్డ్ మెసేజ్‌లు లేదా నకిలీ వెబ్‌సైట్ల గురించి సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 1930 నంబర్ ద్వారా లేదా స్థానిక సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

# మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో దారుణం.. వృద్ధుల దారుణ హత్య..



**రంగారెడ్డి:** మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో దారుణ ఘటన వెలుగు చూసింది. ఇద్దరు మహిళలను గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణంగా హత్య చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్యకు గురైన వారి మృతదేహాలను పరిశీలించారు. అయితే, మృతులను తాండూరులో అదృశ్యమైన ఇద్దరు వృద్ధులుగా పోలీసులు గుర్తించారు. వీరి వయసు దాదాపు 60 సంవత్సరాలు ఉంటుందని భావిస్తున్నారు. బాధితులను వికారాబాద్ నుంచి తీసుకొచ్చి ఫామ్‌హౌస్‌లో హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఫైనాన్స్ డబ్బుల విషయంలోనే వీరి హత్య జరిగినట్లు భావిస్తున్నారు. డబ్బు ఇస్తామని పిలిచి అత్యంత దారుణంగా హత్య చేసినట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల గాలింపు చర్యలు చేపట్టారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**అనంతగిరి, మే 16 :** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ మాట్లాడుతూ.. ఒక్క దోమ అనేక ప్రమాదాలు అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఏడీస్ ఈజిప్ట్ దోమ వల్ల వ్యాధి వస్తుందన్నారు. మన ఇంటి లోపల ఉండే పూల కుండీలు, కూలర్లు, మంచినీటి తొట్లు, కొబ్బరి బోండాలు, నిల్వ ఉన్న మంచి నీటి పరిసరాలలో స్థావరం ఏర్పాటు చేసుకుని జబ్బు బారిన పడిన వ్యక్తి నుండి వాహకాన్ని మోసుకొచ్చి కుట్టడం వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందన్నారు. కావునా ఇంటి పరిసరాలలో వారానికి ఒకసారి నీరు నిల్వ లేకుండా డ్రై డే పాటించాలని సూచించారు. ఎవరికైనా జ్వరం బారిన పడినట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రక్త పరీక్షలు నిర్వహించుకుని నిర్ధారణ అయితే మందులు వాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ ఉపేందర్, సూపర్‌వైజర్ ఉమామహేశ్వరి, యాతాకుల మధుబాబు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బండి సంజయ్ తల్లికి అనారోగ్యం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచనలు





**హైదరాబాద్ :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తల్లి బండి శకుంతలమ్మ అనా రోగ్యానికి గురయ్యారు. శుక్రవారం ఆమెకు గుండెపోటు రాగా.. కరీంనగర్ నుంచి హైదరాబాద్ తరలించారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆమె ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. బండి శకుంతలమ్మ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ .. బండి సంజయ్‌కు కొన్ని సూచనలు చేశారు. అమ్మ ఎవరికైనా అమ్మేనంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు.“ కేంద్ర మంత్రి బండి సంజయ్ తల్లి శకుంతలమ్మ అనారోగ్యానికి గురైన సంగతి తెలిసిందే. గుండెపోటు రావటంతో ఆమెకు యాంజియోప్లాస్టీ నిర్వహించిన వైద్యులు స్టంట్ వేశారు. ప్రస్తుతం ఆవిడ ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బండి సంజయ్‌కు కీలక సూచనలు చేశారు. బయట జరుగుతున్న పరిణామాలు ఆమెకు తెలియనివ్వొద్దని.. సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బండి సంజయ్ మాతృమూర్తి అనారోగ్యంతో ఆసుపత్రి పాలవడం చాలా బాధాకరం. అమ్మ ఎవరైనా అమ్మే. అమ్మ గారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. సంజయ్ గారికి ఒక సలహా.. దయచేసి అమ్మ గారికి ఈ వయసులో మైనర్ బాలిక అంశంలో ఒకటొకటే బయటకు వస్తున్న విషయాలు, తన మనుమడి మీద వస్తున్న తీవ్ర ఆరోపణల గురించి, సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చలు, హైకోర్టులో వచ్చిన నిర్ణయాల గురించి చెప్పకండి. సెల్ ఫోన్లకు దయచేసి దూరంగా ఉంచండి. ఈ వయసులో ఆమె ప్రశాంతంగా ఉండడం చాలా ముఖ్యం. “మీకు వీలయితే మైనర్ బాలిక తల్లిని కూడా ఒక సారి ఫోన్లో పలకరించండి. ఆమెతో మాట్లాడినప్పుడల్లా ఎందుకో భయంతో ఏడుస్తుంది. ఆమె ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం. దేవుడు ఎట్ల రాసిపెట్టుంటే అట్ల అయితది. కేటీఆర్ గారి పుట్టుక గురించి కరీంనగర్ లో మాట్లాడిన విషయాలను ఇక్కడ ప్రస్తావించను సంజయ్ గారు. ఇది సందర్భం కాదు. సంస్కారం కాదు. ఐ లవ్ మై మామ్.. బీఆర్ఎస్ పార్టీ ఫైట్ ఫర్ రైట్స్ ఆఫ్ ఆల్ మదర్స్ “అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. మరోవైపు బండి శకుంతలమ్మ కరీంనగర్ చైతన్యపురిలోని సొంతింటిలో ఉంటున్నారు. శుక్రవారం రోజున ఆమెకు గుండెలో తీవ్రమైన నొప్పి రావడంతో వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించారు. అయితే శకుంతలమ్మ వయోభారం, ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న ఓ కార్పొరేట్ శకుంతలమ్మను చేర్పించారు. అనంతరం ఆమెను పరీక్షించిన వైద్య నిపుణుల బృందం.. అత్యవసర పరీక్షలు నిర్వహించింది. ధమనులలో బ్లాక్స్ ఉన్నట్లు గుర్తించి.. యాంజియోప్లాస్టీ చేసి గుండెకు స్టెంట్ వేశారు. ప్రస్తుతం బండి శకుంతలమ్మను ఐసీయూలో ఉంచి పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలియగానే ఢిల్లీలో ఉన్న బండి సంజయ్.. తన కార్యక్రమాలను రద్దు చేసుకుని హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న తల్లిని పరామర్శించారు.

# భారత్‌లో పెరిగిన నిరుద్యోగం- ఏకంగా 6 నెలల గరిష్ఠానికి!



**న్యూఢిల్లీ:** దేశంలో నిరుద్యోగిత రేటు పెరిగింది. 2026 ఏప్రిల్‌లో 5.2 శాతానికి చేరింది. ఇది ఆరు నెలల గరిష్ఠసాయి అని ప్రభుత్వం పేర్కొంది. మార్చిలో ఇది 5.1 శాతంగా ఉండగా, తాజాగా స్వల్పంగా పెరిగినట్లు తెలిపింది. అయితే పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత మాత్రం 10 నెలల కని ష్ఠానికి తగ్గినట్లు చెప్పింది. ఈ మేరకు కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) నెలవారీ బులెటిన్‌లో పేర్కొంది.గ్రామీణ ప్రాంతాల్లోనే నిరుద్యోగిత పెరుగుదలదేశవ్యాప్తంగా నిరుద్యోగిత పెరగడానికి ప్రధాన కారణం గ్రామీణ భారతదేశమేనని నివేదిక తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు మార్చిలో 4.3 శాతం ఉండగా, ఏప్రిల్‌లో 4.6 శాతానికి పెరిగింది. ఇక పట్టణ ప్రాంతాల్లో మాత్రం నిరుద్యోగిత 6.8 శాతం నుంచి 6.6 శాతానికి తగ్గింది. ఇది ఏప్రిల్? తర్వాత నమోదైన అత్యల్ప స్థాయి అని గణంకాలు తెలిపాయి. జనవరి-మార్చి త్రైమాసికంలో 6.6 శాతం నమోదైంది.పట్టణ మహిళలకు ఉపాధి అవకాశాలు- జాతీయ స్థాయిలో సవాళ్లుపట్టణ ప్రాంతాల్లో ఈ మెరుగుదల ముఖ్యంగా మహిళల్లో స్పష్టంగా కనిపించింది. పట్టణ మహిళల నిరుద్యోగిత రేటు మార్చిలో 9.0 శాతం ఉండగా, ఏప్రిల్‌లో 8.5 శాతానికి తగ్గింది. ఇది ఏడాది కనిష్ఠ స్థాయిని సూచిస్తుంది. పట్టణ పురుషుల నిరుద్యోగిత కూడా 6.1 శాతం నుంచి 5.9 శాతానికి తగ్గింది. దేశవ్యాప్తంగా చూస్తే మహిళల ఉద్యోగ పరిస్థితి ఇంకా సవాళ్లతోనే ఉందని నివేదిక తెలిపింది. మహిళల మొత్తం నిరుద్యోగిత రేటు మార్చిలో 5.3 శాతం ఉండగా, ఏప్రిల్‌లో 5.4 శాతానికి పెరి గింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 5.0 శాతంగా నమోదైంది. మార్చిలో 5.0 శాతం నుంచి ఏప్రిల్‌లో 5.1 శాతానికి పెరి గింది. అయితే 2025 ఏప్రిల్‌లో నమోదైన 5.2 శాతంతో పోలిస్తే స్వల్పంగా తక్కువగానే ఉంది.తగ్గిన కార్మిక భాగస్వామ్యంనిరుద్యోగిత పెరుగుదలతో పాటు కార్మిక శక్తిలో పాల్గొనే వారి సంఖ్య కూడా తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 15 ఏళ్లు పైబడిన వారి లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు (ఎల్ఎఫ్‌పీఆర్) మార్చిలో 55.4 శాతం ఉండగా, ఏప్రిల్‌లో 55.0 శాతానికి పడిపోయింది. అలాగే వర్కర్ పాప్యులేషన్ రేషియో (డబ్ల్యూపీఆర్) 52.6 శాతం నుంచి 52.2 శాతానికి తగ్గింది. మహిళల కార్మిక భాగస్వామ్యం కూడా తగ్గుముఖం పట్టింది. మహిళల మొత్తం ఎల్ఎఫ్‌పీఆర్ మార్చిలో 34.4 శాతం ఉండగా, ఏప్రిల్‌లో ఎనిమిది నెలల కనిష్ఠమైన 33.9 శాతానికి పడిపోయింది. పట్టణ మహిళల భాగస్వామ్యం 25.2 శాతం నుంచి 25 శాతానికి తగ్గింది. ఈ సిరీస్‌లో ఇదే అత్యల్ప స్థాయి అని నివేదిక పేర్కొంది.ఏప్రిల్ నెలలో 15 ఏళ్లు, అతకంటే ఎక్కువ వయస్సు ఉన్న గ్రామీణ పురుషులలో డబ్ల్యూపీఆర్ 74.5 శాతంగా ఉంది. అదే సమయంలో గ్రామీణ మహిళల్లో డబ్ల్యూపీఆర్ 36.5శాతం గా నమోదైంది. పట్టణ ప్రాంతాల్లో, ఇదే కాలంలో పురుషులలో 70.7శాతం నమోదు కాగా, మహిళల్లో ఇది 22.9 శాతంగా ఉన్నట్లు నివేదికలు తెలిపింది.పట్టణాల్లో మెరుగుదల- గ్రామాల్లో ఒత్తిడిఈ గణాంకాలు చూస్తే ఉద్యోగాల సృష్టి సమానంగా జరగడం లేదని స్పష్టమవుతోంది. పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు మెరుగ్గా ఉండటంతో ఉపాధి పరిస్థితి కొంత మెరుగుపడుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలు మాత్రం ఇంకా ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని నివేదిక విశ్లేషించింది.

# లోక్‌సభ ఎన్నికల్లో వివాదాస్పద ప్రసంగం.



**న్యూఢిల్లీ:** సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నేత అజాం ఖాన్ తిరిగి లీగల్ చిక్కుల్లో పడ్డారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించి ఆయనకు ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు శనివారంనాడు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. దీనితో పాటు రూ.5,000 జరిమానా కూడా విధించింది. గత కొన్నేళ్లుగా వరుసగా పలు లీగల్ చిక్కులు ఎదుర్కొంటున్న అజాంఖాన్‌కు మరోసారి ఈ తీర్పుతో ఎదురుదెబ్బ తగిలింది.అజాంఖాన్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో జిల్లా యంత్రాంగం అధికారులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో ఆయన వ్యాఖ్యలు సంచలనం కాగా, ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి. 'స్థిరంగా నిలబడండి. ఈ కలెక్టర్లు, అధికారులకు భయపడవద్దు. వాళ్లు జీతం తీసుకునే ఉద్యోగులు. వాళ్లకు మనం భయపడాల్సిన పనిలేదు. మీరు మాయావతి ఫొటోలు చూసే అంటారు. సీనియర్ అధికారులు ఆమె బూట్లను చేతిరుమాళ్లతో తుడిచారు. మనం ఆమెతో పొత్తు పెట్టుకున్నాం. అల్లా తలిస్తే ఈ ఆఫీసర్లతో కూడా ఆమె బూట్లు పాలిష్ చేయిస్తా' అని ఎన్నికల ర్యాలీలో అజాంఖాన్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిచేలా ఉన్నాయంటూ ఫిర్యాదు నమోదైంది. దానిపై ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు విచారణ జరిపి తాజాగా తీర్పునిచ్చింది. అజాంఖాన్ ప్రస్తుతం రాంపూర్ జైలులో ఉన్నారు. అజాంఖాన్‌కు లీగల్‌గా దెబ్బతగలడం ఇదే మొదటిసారి కాదు. 2026 ఏప్రిల్‌లో అజాంఖాన్, ఆయన కుమార్ అబ్దుల్లా అజాంఖాన్ దాఖలు చేసిన అప్పీల్‌ను రాంపూర్ సెషన్స్ కోర్టు కొట్టివేసింది. 2019లో తండ్రీకొడుకులు రెండు వేర్వేరు పాన్ కార్డులు కలిగి ఉన్నారనే కేసులో వారిని దోషులుగా ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు నిర్ధారించింది. 2025లో తీర్పు ప్రకటిస్తూ ఇద్దరికీ చెరో ఏడేళ్ల జైలుశిక్ష విధించింది. జరిమానా కూడా వేసింది.

# మంత్రుల జాబితా సిద్ధం చేస్తున్నాం, 18న ప్రమాణ స్వీకారం.



**తిరువనంతపురం:** కేరళంలో యూడీఎఫ్ ప్రభుత్వం కొలువు తీరేందుకు సిద్ధమవుతోంది. మంత్రివర్గం ఏర్పాటుపై భాగస్వామ్య పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, ఈనెల 17వ తేదీ ఆదివారంనాడు మంత్రుల జాబితాను గవర్నర్‌కు అందజేస్తామని ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్నట్టు వీడీ సతీశన్ తెలిపారు. మే 18న తనతో పాటు మంత్రులంతా ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు.ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్) నేతలతో శనివారంనాడు సమావేశానంతరం మీడియాతో సతీశన్ మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని విమర్శలుచేసినా సెక్యులర్ విధానాన్ని కొనసాగించేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు సతీశన్ చెప్పారు. 'కేరళంలో కొన్ని శక్తులు విద్వేష ప్రచారం సాగిస్తున్నాయి. కానీ ముస్లిం లీగ్, వారి నేత పనక్కాడ్ సైయిద్ సాదిఖ్ అలి బలమైన సెక్యులర్ విధానాలకు కట్టుబడి ఉన్నారు. యూడీఎఫ్ కూడా సెక్యులర్ విధానానికి కట్టుబడి ఉంది. ఈ విధానాన్ని కొనసాగిస్తాం' అని వివరించారు.ఎన్నికల ప్రచారంలో ఐయూఎంఎల్‌తో యూడీఎఫ్ పొత్తును బీజేపీ, సీపీఎం లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేశాయని, కానీ ప్రజలు ఆ ఆరోపణలను తిప్పికొట్టి 102 సీట్లలో తమను గెలిపించారని సతీశన్ చెప్పారు. కాగా, దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత రమేష్ చెన్నితాల నివాసానికి వెళ్లి సతీశన్ కలుసుకున్నారు. మంత్రివర్గం కూర్పు, శాఖలపై ఆయనతో చర్చించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌పై యూడీఎఫ్ విజయం సాధించింది. 140 స్థానాల్ల 102 సీట్లు గెలుచుకుంది. 2021 నుంచి విపక్ష నేతగా సతీశన్ వ్యవహరిస్తూ ఎల్‌డీఎఫ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో ఆయనను సీఎం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది.

# ఆర్‌జీ కర్ హత్యాచార కేసు- విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు ముగ్గురు ఐపీఎస్‌లు సస్పెండ్

**బంగాల్ :** ఆర్‌జీ కర్ హత్యాచార ఘటన విషయంలో సువేందు అధికారి నేతృత్వంలోని బంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హత్యాచార ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో, దర్యాప్తు చేయడంలో తీవ్రమైన పరిపాలనా లోపాలు, నిర్లక్ష్యం వహించినందుకు ముగ్గురు ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) అధికారులను బంగాల్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. తీవ్రమైన పరిపాలనా లోపాలు, ఎఫ్ఐఆర్ నమోదు, దర్యాప్తులో నిర్లక్ష్యం, బాధితురాలి కుటుంబానికి లంచాలు ఇవ్వజూపిన ఆరోపణలపై ముగ్గురు ఐపీఎస్ అధికారులు వినీత్ గోయల్, ఇందిరా ముఖర్జీ, అభిషేక్ గుప్తాపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రకటించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి, జైళ్లలో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలు, ఆర్జీ కర్ ఘటన దర్యాప్తునకు సంబంధించి బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి కీలక ప్రకటనలు చేశారు.టీఎంసీ పాలనలో రక్షకులే భక్షకులుగా మారారు : సువేందు అధికారిగత ప్రభుత్వ హయాంలో రక్షకులే భక్షకులుగా మారిన పరిస్థితి తలెత్తిందని బంగాల్ సీఎం సువేందు అధికారి మండిపడ్డారు. పరిపాలన విభాగంలోని కొన్ని వర్గాలు నేరస్థులతో సంబంధాలు



పెట్టుకున్నాయని ఆరోపించారు. ఈ దుర్మార్గపు నెట్‌వర్క్‌ను అంతమొందించడానికి ప్రస్తుత బంగాల్ ప్రభుత్వం తన నిరంతర చర్యలను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. మహిళలు, మాతృ శక్తిని ఇబ్బందులకు గురి చేసే సంఘటనల విషయంలో బంగాల్ సర్కార్ ఏమాత్రం రాజీపడదని స్పష్టం చేశారు. 'అభయ' సంఘటన యావత్ రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. దీనికి బాధ్యులైన వారిపై పారదర్శకమైన, నిష్పక్షపాత మైన విచారణ జరిగేలా చూసేందుకే ఈ పరిపాలనా పరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ మేరకు బంగాల్ రాష్ట్ర సచివా లయం (నబన్నా)లో జరిగిన విలేకరుల సమావే శంలో సువేందు వ్యాఖ్యానించారు.జైళ్లలో ఖైదీల ఫోన్ల వాడకంపై సీఎం సీరియస్ ప్రెసిడెన్సీ కరెక్షనల్ హోమ్ (జైలు)లో మొబైల్ ఫోన్‌లను పెద్ద ఎత్తున ఉపయోగిస్తున్నారని ఖైదీల బంధువుల నుంచి ఫిర్యా దులు అందినట్లు సువేందు అధికారి తెలిపారు. ఈ ఆరోప ణల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, హోం కార్యదర్శి, డీజీపీ, కోల్‌కతా పోలీసుల సమన్వయంతో తక్షణమే చర్యలు తీసుకోవాలని కరెక్షనల్ హోమ్స్ డీజీ ఎన్ రమేశ్ బాబును ఆదేశించారు. ఈ విషయంపై దర్యాప్తును క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ)కి అప్పగించనున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో పరిపాలనా నిర్లక్ష్యం ఆరోపణలపై ప్రెసిడెన్సీ కరెక్షనల్ హోమ్ సూపరింటెండెంట్ ఎన్. కుజూర్, చీఫ్ కంట్రోలర్ దీప్తా ఘోరాయ్‌లను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.జైల్లో దాడులుకోల్‌కతా పోలీసుల సహాయంతో ప్రెసిడెన్సీ జైలులో ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు కరెక్షనల్ హోమ్స్ డీజీ ఎన్ రమేశ్ బాబు తెలిపారు. పది ప్రత్యేక బృందాలు దాదాపు నాలుగు గంటల పాటు సోదాలు నిర్వహించగా, వివిధ రహస్య ప్రదేశా ల నుంచి మొత్తం 23 మొబైల్ ఫోన్‌లను స్వాధీ ,నం చేసుకున్నారని వెల్లడించారు. ఈ ఫోన్లు జైలులోకి ఎలా ప్రవేశించాయి? వాటిని ఎవరు వాడుతున్నారు ఎవరితో సంప్రదింపులు జరుపుతున్నారు అనే విషయాలను నిర్ధారించడానికి సమగ్ర దర్యాప్తు జరుగుతోందన్నారు. యావత్ దేశాన్ని కుదిపేసిన ఘటన2024 ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్?జీ కర్ ఆస్పత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన యావత్ దేశాన్ని కుదిపేసింది. ఈ కేసుకు సంబంధించి ఆస్పత్రిలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా నిందితుడు సంజయ్ రాయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం సంజయ్ రాయ్‌ని దోషిగా తేల్చింది. ఈ క్రమంలో అతడికి జీవిత ఖైదును విధిస్తూ తీర్పునిచ్చింది.బంగాల్ ఎన్నికల్లో బాధితురాలి తల్లి ఘనవిజయంఅయితే ఇటీవలే జరిగిన బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్ల ఆర్‌జీ కర్ హత్యాచార బాధితురాలి తల్లి రత్నా దేవనాథ్‌ను బీజేపీ పానీహట్ నియోజకవర్గం నుంచి బరిలోకి దింపింది. ఆమె టీఎంసీ అభ్యర్థి తీర్థంకర్ ఘోష్‌పై 28వేలకు పైగా ఓట్లతో జయకేతనం ఎగురవేశారు.

# చరిత్రలో ఉంటారో లేదో పాక్ నిర్ణయించుకోవాలి




**న్యూఢిల్లీ:** పొరుగు దేశం పాకిస్థాన్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, భారత్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు కొనసాగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఒకవేళ టెర్రరిస్టులకు ఆశ్ర యం కల్పించి భారత్‌పై ప్రయోగిస్తే చరిత్రలో ఉంటారో లేదో పాక్ డిసైడ్ చేసుకోవాలని అన్నారు. దిల్లీలోని మాకెన్ షా సెంటర్‌లో 'యూనిఫామ్ అన్‌వీల్డ్' నిర్వహించిన ఒక ఇంటరాక్టివ్ సెషన్‌లో భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పాల్గొన్నారు. గతేడాది ఆప రేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు మళ్లీ తలెత్తితే భారత సైన్యం ఎలా స్పందిస్తుందని ఆయనను ప్రశ్నించగా ధీటుగా బదులిచ్చారు. ఆపరేషన్ సిందూర్ వార్షికోత్సవం పూర్తి చేసుకున్న వేళ వ్యాఖ్యలుపాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఇటీవలే ఏడాది పూర్తైంది. ఆపరేషన్ సిందూర్ మొదటి వార్షికోత్సవాన్ని జరుపుకున్న కొద్ది రోజుల తర్వాత సేనా సంవాద్ కార్యక్రమంలో భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం పెంచి పోషిస్తే ఊరుకోబోమని పాకిస్థాన్‌కు గట్టి సందేశాన్ని ఇచ్చారు. టెర్రరి జానికి వ్యతిరేకంగా దేశ వైఖరిని పునరుద్ఘాటించారు.'అత్యంత కచ్చితత్వంతో గతంలోనూ ఆపరేషన్ సిందూర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది. ఆపరేషన్ సిందూర్ త్రివిధ దళాల సమన్వయానికి నిదర్శనమని కొనియాడారు. భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధత ఈ ఆపరేషన్ ద్వారా స్పష్టమైందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలు చేశామని చెప్పారు. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో భారత త్రివిధ దళాలు అత్యంత సమర్థవంతంగా పనిచేశాయని గుర్తు చేసుకున్నారు. ఈ ఆపరేషన్ ద్వారా పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేయగలిగామని పేర్కొన్నారు. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చామని వెల్లడించారు. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించామని వివరించారు. పాకిస్థాన్ చిన్న తప్పు చేసినా భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా అప్పట్లో తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగానే ఉన్నా, ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

# మే 19న చైనా వెళ్లనున్న రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. చైనాలో పర్యటించనున్నారు. మే 19, 20వ తేదీల్లో ఆయన పర్యటన కొనసాగుతుంది. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ఆయన భేటీ కానున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టూర్ చేసిన కొన్ని రోజుల తేడాలోనే రష్యా అధ్యక్షుడు చైనా ట్రిప్‌కు వెళ్తున్నారు. పుతిన్, జిన్‌పింగ్ ఇద్దరూ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. అంతర్జాతీయ, ప్రాంతీయ సమస్యలపై స్పందించనున్నారు. సంయుక్త డిక్లరేషన్‌పై ఇద్దరు నేతలు సంతకం చేయనున్నారు. ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో ఇద్దరు నేతల భేటీ కీలకం కానున్నది. రష్యా అధ్యక్షుడికి చైనా ఆహ్వానం పంపినట్లు క్రెమ్లిన్ తన ప్రకటనలో తెలిపింది. పుతిన్ తన పర్యటనలో చైనా ప్రధాని లీ క్వియాంగ్‌ను కూడా కలుసుకుంటారు. వాణిజ్యం, ఆర్థిక సంబంధాలపై చర్చించుకోనున్నారు. గత ఆగస్టులోనే పుతిన్ చైనాలో విజిట్ చేశారు. బీజింగ్‌లో షాంఘై కార్పొరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్ జరిగినప్పుడు పుతిన్ వెళ్లారు. ఈ ఏడాది పుతిన్ రెండు సార్లు చైనాలో పర్యటించనున్నారు. నవంబర్‌లో షెన్‌జెన్‌లో జరిగే ఏషియా పసిఫిక్ ఎకనామిక్ కార్పొరేషన్ మీటింగ్‌కు హాజరుకానున్నారు.


# ఐసిస్ టాప్ కమాండర్ హతం.. ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్



**అమెరికా:** అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని హతమార్చినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికా, నైజీరియా ప్రత్యేక బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి మినూకిని మట్టుబెట్టినట్టు తెలిపారు. మినూకి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ లో ట్రంప్ పోస్టు పెట్టారు.'నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు సంయుక్తంగా ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం మినూకి తెలుసుకోలేకపోయాడు. ఇకపై అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్ల లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి కృతజ్ఞతలు" అని ట్రంప్ పేర్కొన్నారు.నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ )సీనియర్ కమాండర్‌గా పనిచేస్తున్నాడు. ఇస్లామిక్ స్టేట్ తరఫున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

# దాచడానికి నా దగ్గరేం లేదు- కానీ ఈడీ కేంద్రం ఆదేశాల మేరకే పని చేస్తుంది:

**షికోపూర్ :** భూ వ్యవహారానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న వాద్రాకు కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రూ.50 వేల పూచీకత్తు సమర్పించాలని సూచించిన న్యాయస్థానం, అదనపు షరతులు ఏవీ విధించలేదు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరింత సమయం కోరడంతో తదుపరి విచారణను జూలై 10కు వాయిదా వేసింది.ఈ కేసులో కోర్టు జారీ చేసిన సమన్ల మేరకు వాద్రా శుక్రవారం రౌస్ అవెన్యూ కోర్టుకు హాజరయ్యారు. ఇటీవల ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకోవడంతో పాటు, వాద్రా సహా ఇతరులకు సమన్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయన వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరై బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.



వాద్రా తరపున సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్‌తో పాటు న్యాయవాదులు ప్రతీక్ చద్దా, అక్షత్ గుప్తా వాదనలు వినిపించారు.కోర్టు బెయిల్ మంజూరు చేసిన అనంతరం బయటకు వచ్చిన వాద్రా మీడియాతో మాట్లాడారు. దేశ న్యాయవ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, దాచాల్సిందేమీ లేదని వ్యాఖ్యానించారు. "నేను ఎప్పుడూ విచారణకు సహకరిస్తాను. ఈడీ ప్రభుత్వం సూచనల మేరకు పనిచేస్తోందనే భావన ప్రజల్లో ఉంది. అయినప్పటికీ నేను చట్టపరమైన ప్రక్రియను గౌరవిస్తాను. అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతాను" అని వాద్రా తెలిపారు. తాను ఎలాంటి ఒత్తిడులకు భయపడనని, ధైర్యంగా న్యాయపోరాటం కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి ఒక రోజు ముందు దిల్లీ హైకోర్టులో కూడా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ట్రయల్ కోర్టు ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకున్న తీర్పును సవాల్ చేస్తూ వాద్రా హైకోర్టును ఆశ్రయించారు. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. 2008 నుంచి 2012 మధ్య జరిగిన ఆరోపణల ఆధారంగా కేసు నమోదు చేశారని, అయితే అప్పట్లో కొన్ని నేరాలు మనీలాండరింగ్‌చేశారని, అయితే అప్పట్లో కొన్ని నేరాలు నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) పరిధిలో లేవని సింఘ్వీ కోర్టుకు వివరించారు. తరువాత వాటిని చట్ట పరిధిలోకి తీసుకొచ్చారని, అందువల్ల కేసు చట్టబద్ధతపై ప్రశ్నలు ఉన్నాయని వాదించారు.

# విష్ణు 'జయ విజయు'లకు శాపం ఇచ్చిన సనకసనందనాదులు ఎవరు? వారి చరిత్రలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు ఇవే!



శ్రీ మహావిష్ణువు నివసించే వైకుంఠానికి ద్వార పాలకులుగా ఉన్న జయ విజయులు ఒకానొక సమయంలో కొందరు మహర్షులను వైకుంఠం లోనికి రానివ్వకుండా అడ్డుకుంటారు. అందుకు శిక్షగా వారు రాక్షసులుగా భూలోకం మీద జన్మించాలన్న శాపాన్ని పొందుతారు. వీరిని సంహరించేందుకు శ్రీ మహా విష్ణువు నరసింహునిగా, రామునిగా, కృష్ణునిగా అవతారాలను స్వీకరించాడు. ఇంతకీ ఆ జయ విజయులకు శాపం ఇచ్చి, పరోక్షంగా లోకకళ్యాణానికి కారణమైన వారు మరెవరో కాదు.. సనకసనందనాదులు! ఇంతకీ ఎవరీ సనకసనందనాదులు? వారి చరిత్ర ఏమిటో తెలుసుకుందాం.

### ఎవరీ సనకసనందనాదులు?

చాలామంది సనకసనందనాదులు ఇద్దరనుకుంటారు. నిజానికి వీరు నలుగురు అన్నదమ్ములు. వారి పేర్లు సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతుడు. కొన్ని చోట్ల సనత్సుజాతుని పేరు బదులుగా సనాతన అన్న పేరు కనిపిస్తుంది. ఈ నలుగురు అన్నదమ్ములు బ్రహ్మ మానస పుత్రులు. ప్రాణులను సృష్టించే పనిని ప్రారంభించిన బ్రహ్మదేవుడు, తన పనిలో తోడుగా ఉంటారని తలంచి ఈ నలుగురినీ సృష్టించాడంట!

### బాల్యంలోనే బ్రహ్మజ్ఞానం

బ్రహ్మదేవుని మానసం నుంచి పూర్తి సత్వగుణంతో ఆవిర్భవించిన సనకసనందనా దులు తమ జీవితాలను వైరాగ్యంలోనే గడిపేం దుకు సిద్ధపడ్డారు. సనకసనందనాదులు బాల్యం లోనే వేదాలను ఔపోసన పట్టేశారు. బ్రహ్మజ్ఞా నం లోని లోతులను దాటేశారు. బ్రహ్మచారులై లోక సంచారం చేస్తూ, తమకు తెలిసిన జ్ఞానాన్ని పంచుతూ ఉండేవారట. నిష్కల్మషమైన మనసు కలిగిన వారు కావడం చేత వీరి శరీరాలు ఎప్పుడూ బాల్యావస్థలో ఉండేవి. అంటే వారు ఎప్పుడూ కౌమార ప్రాయంలోనే ఉండేవారు. కానీ వృద్ధులైన వారికి సైతం ఆధ్యాత్మిక రహస్యాలు అందించగల జ్ఞాన వృద్ధులుగా పేరొందారు. నారదుడు, మార్కండేయుడు వంటి మహారుషులు సైతం వీరి నుంచి బోధను గ్రహించినవారే.పురాణ పురుషులుగా!రామాయ , భారత భాగవతంలో సనకసన ఒదనాదుల ప్రస్తావన ఉంటుంది. భాగవత పురాణం ప్రకారం వీరు భగవంతుని లీలావత ారాలలో భాగం. రామాయణంలోని ఉత్తరకాండ లో సనకసనందనాదులు రాముని కలుసుకునే సన్నివేశం కనిపిస్తుంది. మహాభారతంలో అయితే జ్ఞాన బోధకులుగా వీరు పలుమార్లు కనిపిస్తారు. ఇలా సనకసనందనాదులు గురించి పురాణాలలో ఏవో ఒక ప్రస్తావనలు కనిపిస్తూనే ఉంటాయి. శివునికి పరీక్ష పెట్టిన సనకసనందనాదులుఅటు విష్ణు సంబంధమైన సాహిత్యంలోనూ, ఇటు శైవ సాహిత్యంలోనూ వీరి గురించి ఏవో ఒక గాథలు వినిపిస్తూనే ఉంటాయి. శివుడు దక్షిణామూర్తి గా అవతరించినప్పుడు, ఆయన జ్ఞానాన్ని పరీక్షించ దలచిన సనకసనందనాదులు అనేక క్లిష్టమైన ప్రశ్నలు వేశారట. కానీ పరమేశ్వరుడు వాటన్నింటినీ అలవోకగా జవాబు నివ్వడంతో సనకసనందాదులు వినమ్రతగా తమ ఓటమిని అంగీకరించారట.

### పుణ్య క్షేత్రాలతో ముడిపడిన వైనం

మన దేశంలో పుణ్యక్షేత్రాలకు సంబంధించిన స్థల పురాణాలలో కూడా సనకసనందనాదుల తో ముడిపడిన కథలు ఎన్నో కనిపిస్తాయి. సనకసనందనాదులు పరమేశ్వరునికి పూజలు నిర్వహించుకునేందుకు వీలుగా వారి తండ్రి బ్రహ్మదేవుడు మానస సరోవరాన్ని సృష్టించాడని ఓ గాథ ప్రచారంలో ఉంది. అలాగే వీరు కొన్నాళ్లు తిరుమలలో తపస్సు చేసుకున్నారని, వారు తపస్సు ఆచరించిన ప్రదేశం సనకసనంద తీర్థంగా ప్రసిద్ధి చెందినదని తెలుస్తోంది.భక్తి భావానికి ప్రతీఇలా సనకసనందనాదుల ప్రస్తావనలు హైందవ ధర్మంలో అడుగడుగునా కనిపిస్తాయి. అన్నదమ్ముల అనుబంధానికి, భక్తితో కూడిన జ్ఞానానికి, వైరాగ్య భావనలకు, నిష్కల్మష జీవితానికీ ప్రతీకగా నిలిచే సనకసనందనాదుల గురించి ప్రతి నిత్యం స్మరించుకోవడం వలన అన్నదమ్ముల మధ్య సఖ్యత పెరుగుతుందని, సత్ప్రవర్తన, భగవద్ భక్తి వృద్ధి చెందుతాయని విశ్వాసం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.విష్ణు 'జయ విజయు'లకు శాపం ఇచ్చిన సనకసనందనాదులు ఎవరు? వారి చరిత్రలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు ఇవే!శ్రీ మహావిష్ణువు నివసించే వైకుంఠానికి ద్వార పాలకులుగా ఉన్న జయ విజయులు ఒకానొక సమయంలో కొందరు మహర్షులను వైకుంఠం లోనికి రానివ్వకుండా అడ్డుకుంటారు. అందుకు శిక్షగా వారు రాక్షసులుగా భూలోకం మీద జన్మించాలన్న శాపాన్ని పొందుతారు. వీరిని సంహరించేందుకు శ్రీ మహా విష్ణువు నరసింహునిగా, రామునిగా, కృష్ణునిగా అవతారాలను స్వీకరించాడు. ఇంతకీ ఆ జయ విజయులకు శాపం ఇచ్చి, పరోక్షంగా లోకకళ్యాణానికి కారణమైన వారు మరెవరో కాదు.. సనకసనందనాదులు! ఇంతకీ ఎవరీ సనకసనందనాదులు? వారి చరిత్ర ఏమిటో తెలుసుకుందాం.

### ఎవరీ సనకసనందనాదులు?

చాలామంది సనకసనందనాదులు ఇద్దరనుకుంటారు. నిజానికి వీరు నలుగురు అన్నదమ్ములు. వారి పేర్లు సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతుడు. కొన్ని చోట్ల సనత్సుజాతుని పేరు బదులుగా సనాతన అన్న పేరు కనిపిస్తుంది. ఈ నలుగురు అన్నదమ్ములు బ్రహ్మ మానస పుత్రులు. ప్రాణులను సృష్టించే పనిని ప్రారంభించిన బ్రహ్మదేవుడు, తన పనిలో తోడుగా ఉంటారని తలంచి ఈ నలుగురినీ సృష్టించాడంట!

### బాల్యంలోనే బ్రహ్మజ్ఞానం

బ్రహ్మదేవుని మానసం నుంచి పూర్తి సత్వగుణంతో సనకసనందనాదులు తమ జీవితాలను వైరాగ్యంలోనే గడిపేందుకు లోని లోతులను దాటేశాన్నదమ్ముల మధ్య సఖ్యత చెందుతాయని విశ్వాసం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాల ేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి కొత్త మోడల్? వస్తోంది- కంపెనీ వదిలిన టీజర్ చూశారా?




మోటార్‌సైకిల్ తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ తన అప్డేటెడ్ "2026 రాయల్ ఎన్‌ఫీల్డ్ గెరిల్లా 450" మోడల్‌ను మార్చి 27న భారత మార్కెట్లో విడుదల చేయనుంది. ఈ అప్డేటెడ్ మోటార్‌సైకిల్‌లో కొత్త ఎలక్ట్రానిక్ ఫీచర్లను పొందుపరుస్తారని, ఇది దాని ప్రజాదరణను మరింత పెంచడంలో సహాయపడుతుందని భావిస్తున్నారు.ఫీచర్ల పరంగా చూస్తే, కంపెనీ క్రూయిజ్ కంట్రోల్ అండ్ ట్రాక్షన్ కంట్రోల్ వంటి ఎలిమెంట్?లను కూడా చేర్చవచ్చు. తద్వారా ఈ రోడ్‌స్టర్ సుదూర ప్రయాణాలకు మరింత సామర్థ్యాన్ని జోడించవచ్చు. ఇంకా ఈ మోటార్‌సైకిల్‌లో క్విక్‌షిఫ్టర్‌ను కూడా అమర్చవచ్చు. ఇది క్లచ్ లేకుండా గేర్లు మార్చడానికి వీలు కల్పిస్తూ, రోజువారీ ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తుంది.


ప్రయాణ సౌకర్యంపై ప్రత్యేక దృష్టి: మోటార్‌సైకిల్ వెనుక సస్పెన్షన్‌కు చేసే మార్పులు, ముఖ్యంగా గరుకుగా లేదా ఎగుడుదిగుడుగా ఉన్న రోడ్లపై, ప్రయాణ నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా మరింత కచ్చితమైన హ్యాండ్లింగ్, మెరుగైన ఫీడ్‌బ్యాక్‌ను అందించే లక్ష్యంతో, అప్డేటెడ్ హ్యాండిల్‌బార్‌లు లేదా అప్‌సైడ్-డౌన్ ఫోర్క్‌లను చేర్చడం ద్వారా ముందు సస్పెన్షన్ సెటప్‌లో కూడా సర్దుబాట్లు చేయవచ్చుఈ మోటార్‌సైకిల్ మొత్తం హార్డ్‌వేర్ లేఅవుట్ మారకుండా ఉంటుందని అంచనా. అయినప్పటికీ, దీనికి మరింత రోడ్-ఫోకస్డ్ టైర్లను అమర్చవచ్చు. ఈ బైక్ 17-అంగుళాల అల్లాయ్ వీల్స్‌ను ఉపయోగించడం -పర్పస్ సెటప్‌తో పోలిస్తే కొత్త టైర్లు తారు రోడ్లపై మెరుగైన పట్టు, స్థిరత్వాన్ని అందించగలవు.

ఇంజిన్, హార్డ్‌వేర్: యాంత్రికంగా, 2026 రాయల్ ఎన్‌ఫీల్డ్ గెరిల్లా 450లో ఎలాంటి మార్పులు ఉండవు. ఇది అదే 452ఎఎ, సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌ను ఉపయోగిస్తుంది. ఈ ఇంజిన్ 8,000 తీజూఎ వద్ద 39.5 ఎష్ట్రజూ శక్తిని, 5,500 తీజూఎ వద్ద 40 చీఎ టార్క్‌ను అందిస్తుంది. ఇది 6-స్పీడ్ గేర్‌బాక్స్?తో వస్తుంది.ఈ ఇంజిన్?ను స్టీల్ ట్విన్-స్పార్ ఫ్రేమ్‌లో అమరి ఉంటుంది, దీనికి ముందువైపు టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుకవైపు ప్రీలోడ్-అడ్జస్టబుల్ మోనోషాక్ సపోర్ట్‌గా ఉంటాయి. బ్రేకింగ్ కోసం, రెండు చక్రాలపై డిస్క్ బ్రేకులు ఉంటాయి. ఈ రెండింటికీ డ్యూయల్-ఛానల్ాాదీూ సపోర్ట్ ఉంటుంది.

ధర ఎంత ఉండొచ్చు?: ధర విషయానికి వస్తే, ఈ రోడ్‌స్టర్ బైక్ అధికారిక ధర దాని ఆవిష్కరణ సమయంలోనే వెల్లడికానుంది. అయితే, ప్రస్తుత మోడల్ ఎక్స్-షోరూమ్ ధరరూ. 2.56 లక్షలతో పోలిస్తే, ఈ అప్డేటెడ్ మోడల్ ధర సుమారు రూ. 5,000 నుంచి రూ. 7,000 వరకు అధికంగా ఉండవచ్చు.

# ఏలినాటి శని అంటే భయపడాల్సిన అవసరం లేదు- ఇలా పరిహారాలు చేస్తే దోషాల నుంచి రిలీఫ్!





'ఏలినాటి శని' ఈ పేరు వింటేనే చాలు భయపడి పోవడం సహజం. కానీ ఏలినాటి శని గురించి సమగ్రంగా తెలుసుకుంటే అంత ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పుట్టిన ప్రతి వ్యక్తికీ జీవితంలో ప్రతి 30 ఏళ్లకు ఒకసారి తప్పకుండా వచ్చే దశ ఏలినాటి శనిదశ. దీని నుంచి ఎవరు తప్పించుకోలేరు. అయితే కొన్ని పరిహారాలు పాటించడం వలన ఏలినాటి శని జరిగే సమయంలో వచ్చే ఇబ్బందుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా శనివారం చేయాల్సిన ఈ పరిహారాలు ఈ ఏడాది శనివారంతో పాటు శని జయంతి కలిసి వచ్చిన విశిష్టమైన రోజు చేయడం ఫలితాలు అధికంగా ఉంటాయని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతున్నారు.

**ఏలినాటి శని అంటే?**

ఏలినాటి శని అంటే వ్యక్తిగత జాతకంలో చంద్ర రాశికి 12, 1, 2 స్థానాల్లో శని సంచరించే 7.5 సంవత్సరాల కాలం. ఈ సమయంలో వృత్తి పరంగా, వ్యక్తిగతంగా, ఆరోగ్య పరంగా, ఆర్థికంగా కష్టనష్టాలు ఉంటాయి. అయితే ఏలినాటి శని గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతున్నారు. నిజానికి శని ఆయుఃకారకుడు. అయితే శని మందగమనుడు కాబట్టి తలపెట్టిన పనులు ఆలస్యం అవుతాయేమో కానీ అసలు కాకుండా ఉండవు. నిజానికి పరిశీలించి చూస్తే ఒక వ్యక్తి జీవితంలో వివాహం, ఇల్లు కట్టుకోవడం వంటి శుభ కారా భగవానుని అనుగ్రహంతోనే నెరవేరుతాయి.

**ఏలినాటి శని సమయంలో ఇబ్బందులు తప్పవా?**

శని పాపగ్రహం కాబట్టి ఏలినాటి శని జరుగుతున్న సమయంలో కొన్ని ఇబ్బందులు ఉండవచ్చు. ధననష్టం, ఉద్యోగం పోవడం, ఆర్థిక సమస్యలు, రుణబాధలు, అనారోగ్య సమస్యలు వంటి బాధల నుంచి ఉపశమనం పొందడానికి శని జయంతి రోజు కొన్ని ప్రత్యేక పరిహారాలు పాటించాలని పండితులు చెబుతున్నారు. అవేంటో చూద్దాం.

**శని జయంతి ఎప్పుడు?**

తెలుగు పంచాంగం ప్రకారం వైశాఖ బహుళ అమావాస్యను శని జయంతిగా పరిగణిస్తారు. ఈ ఏడాది మే 16, శనివారం వైశాఖ బహుళ అమావాస్యను శని జయంతిగా జరుపుకోవాలని పంచాంగ కర్తలు సూచిస్తున్నారు. ఈసారి శని జయంతి శనివారం రావడం మరింత విశేషమని పండితులు చెబుతున్నారు. ఈ ప్రత్యేకమైన రోజు శని దోషాల నుంచి విముక్తి ం ఎలంటి పరిహారాలు పాటించాలో చూద్దాం.

**శని జన్మ దినోత్సవం రోజు ఎలాంటి పరిహారాలు పాటించాలి?**

వైశాఖ అమావాస్య శని జన్మదినం. అందుకే ఈ రోజును శని అమావాస్య అని కూడా అంటారు. నిజానికి శని న్యాయ దేవుడు. అధర్మ మార్గంలో నడిచే వారిని శిక్షించడంతో పాటు, ధర్మ మార్గంలో నడిచే వారికి సత్ఫలితాలు ప్రసాదిస్తాడు. శని జయంతి రోజు శనీశ్వరుని భయంతో కాకుండా భక్తితో పూజించాలి.

**ఇంట్లో పూజ ఇలా!**

ఇంట్లో శనీశ్వరుని పూజించేవారు పూజామందిరంలో శనీశ్వరుని చిత్రపటాన్ని ఉంచుకుని నువ్వుల నూనెతో దీపారాధన చేసి 'ఓం శనైశ్చరాయ నమః' అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. శనీశ్వరునికి ఒక తమలపాకులో బెల్లం, నువ్వులు నైవేద్యంగా సమర్పించాలి. ఈ రోజంతా ఉపవాసం పాటించాలి. నల్లని వస్త్రాలు, నువ్వులు వంటివి దానం చేయాలి. కాకులకు, కుక్కలకు, నల్ల చీమలకు ఆహారాన్ని అందించాలి.

**ఆలయాల్లో ఇలా!**

శని జయంతి రోజు ఆలయాలకు వెళ్లే వారు నవగ్రహాల ఉన్న శివాలయానికి వెళ్లడం శ్రేయస్కరం. శనీశ్వరునికి తైలాభిషేకం చేయించడం, 9 ప్రదక్షిణాలు చేయడం ఉత్తమం. ఆలయంలోని పూజారికి నల్లని వస్త్రాలు, నువ్వులు దక్షిణ తాంబూలాలతో దానం చేయడం మంచిది. అనంతరం శివుని దర్శించుకుని ఇంటికి తిరిగి రావాలి. ఈ రోజంతా ఉపవాసం ఉండటం మంచిది. ఈ విధంగా శని ేయడం మంచిది. అనంతరం శివుని దర్శించుకుని ఇంటికి తిరిగి రావాలి. ఈ రోజంతా ఉపవాసం ఉండటం మంచిది. ఈ విధంగా శని జయంతి రోజు ప్రత్యేకమైన పరిహారాలు పాటించడం వలన శని సంబంధిత దోషాలు తొలగుశివుని దర్శించుకుని ఇంటికి తిరిగి రావాలి. ఈ తాయని, శుభాలు చేకూరుతాయని శాస్త్రం చెబుతోంది. అంతే కాదు ఈ రోజు శనిస్తోత్రాలు పఠించినా, సుందరకాండ పారాయణ చేసినా అద్భుతమైన ఫలితాలు ఉంటాయని పురాణాలు చెబుతున్నాయి. రానున్న శని జయంతి రోజు మనం కూడా ఈ పరిహారాలు పాటించి శని భగవానుని అనుగ్రహాన్ని పొందుదాం. ఓం శనైశ్చరాయ నమః!

**ముఖ్య గమనిక :** పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా వ్యక్తిగత విషయం.

# ఇంట్లో ఎటువంటి శివలింగం ఉంచాలి? - శాస్త్రాలు ఏం చెబుతున్నాయి!




పరమేశ్వరుడు, ప్రళయకాల రుద్రుడు, శివయ్య, భోళా శంకరుడు, అర్ధనారీశ్వరుడు.. కోరిన వెంటనే వరాలిచ్చే ఆ ముక్కంటికి ఎన్నో పేర్లు. ఏ పేరుతో పిలిచినా పలికే దైవం. అందుకే పండగ రోజుల్లో పాటు ప్రతీ సోమవారం శివాలయాలు శివనామ స్మరణతో మార్మోమోగుతాయి. ఈ క్రమంలోనే ఇంట్లో కూడా మహాశివుడికి నిత్యం పూజలు చేసుకోవాలనే ఉద్దేశంతో చాలా మంది.. పూజ గదిలో శివలింగం ప్రతిష్ఠించుకుంటారు. మరి, ఇంట్లో శివలింగం ప్రతిష్ఠించవచ్చా? ఏ సైజులో ఉండాలి? ఎటువంటి శివలింగం ఉంచాలి? అనే సందేహాలు చాలా మందికి వస్తాయి. మరి, వాటికి జ్యోతిష్యులు ఏం సమాధానమిస్తున్నారో ఈ స్టోరీలో చూద్దాం.ఇంట్లో శివలింగం ఉండొచ్చా?: ఇంట్లోని పూజ గదిలో శివలింగాన్ని ఉంచితే ఎవరికైనా అనుకూల ఫలితాలు కలుగుతాయని జ్యోతిష్యుడు మాచిరాజు కిరణ్? కుమార్? చెబుతున్నారు. శివమహా పురాణం ప్రకారం స్త్రీ, పురుష, నపుంసక బేధం లేకుండా పూజగదిలో శివలింగం ఉంచి దానికి అభిషేకం చేసుకోవచ్చని వివరిస్తున్నారు. అభిషేకం చేయడానికి వీలులేని రోజుల్లో ఓ గిన్నెలో శివలింగం ఉంచి అది మునిగే వరకు నీళ్లు పోసి మందిరంలో ఉంచితే ఎటువంటి తప్పూ ఉండదని అంటున్నారు.ఎన్ని అంగుళాలు ఉన్న శివలింగం ప్రతిష్ఠించాలి?: ధర్మశాస్త్రం ప్రకారం ఇంట్లో ప్రతిష్ఠించే శివలింగం ఎత్తుకు సంబంధించి ఓ శ్లోకం ఉందని మాచిరాజు చెబుతున్నారు. ఆ శ్లోకం ఏంటంటే..ఏక త్రి పంచ సప్తైవహి అంగుళాని ప్రమాణతఃశుభదం గృహమధ్యేతు శివలింగం ప్రశస్యతే ॥ఈ శ్లోకం ప్రకారం ఒకటి లేదా మూడు లేదా ఐదు లేదా ఏడు అంగుళాలు కలిగిన శివలింగాన్ని ఇంట్లో పూజ గదిలో ఏర్పాటు చేసుకుంటే శు భఫలితాలను కలిగిస్తుందని వివరిస్తున్నారు. వాస్తు, ప్రతిష్ఠలు, పూజగదిలో విగ్రహాల పరంగా ఎత్తును అంగుళాలలో లెక్కించేటప్పుడు బేసి సంఖ్య తీసుకోవాలని శాస్త్రం చెబుతున్నట్లు పేర్కొంటున్నారు. సరి సంఖ్య కాకుండా పైన చెప్పిన లెక్క ప్రకారం బేసి సంఖ్యలో అంగుళాల ఎత్తులో తీసుకోవాలని ముఖ్యంగా ఏడు అంగుళాలకు మించకూడదని చెబుతున్నారు. ఎలాటి శివలింగాన్ని ప్రతిష్ఠించాలి: శివలిం గాల్లో అనేక రకాలు ఉంటాయి. మరి, శాస్త్ర ప్రకారం ఎలాంటి లింగాన్ని ఎంచుకుంటే ఎటువంటి ఫలితాలు ఉంటాయంటే..స్ఫటిక లింగం: లక్ష శివలింగాలకు పూజ చేస్తే, అభిషేకం చేస్తే ఎంత ఫలితం లభిస్తుందో.. ఆ ఫలితానికి కోటిరెట్ల ఫలితం రావాలంటే స్ఫటిక శివలింగాన్ని పూజించాలని అంటున్నారు.పాద రస లింగం: ఎవరైతే పూజ గదిలో పాదరస లింగాన్ని ఉంచి పూజ, అభిషేకం చేస్తారో వారికి సర్వ సంపదలు, సర్వ సిద్ధులు లభిస్తాయని అంటున్నారు. అలాగే మోక్షం లభిస్తుందని అంటున్నారు.మరకత లింగం: ఎవరైతే పూజ గదిలో మరకత లింగాన్ని ఉంచి పూజ, అభిషేకం చేస్తారో వారికి జ్ఞానం కలుగుతుందని, విద్యలో రాణిస్తారని చెబుతున్నారు. అలాగే ధనధాన్యాలు, సౌభాగ్యం కలుగుతుందని వివరిస్తున్నారు. అంతేకాకుండా సర్వ వ్యాధులు నశిస్తాయని చెబుతున్నారు. ర్మదా బాణ లింగం: ఎవరైతే పూజ గదిలో నర్మదా బాణ లింగాన్ని ఉంచి పూజ, అభిషేకం చేస్తారో వారికి వైభవం కలుగుతుందని అంటున్నారు. భయంకరమైన శత్రు బాధలు తొలగిపోతాయని, సౌభాగ్యం కలుగుతుందని మాచిరాజు కిరణ్? కుమార్? చెబుతున్నారు. ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## రికార్డుల వేటలో ఐపీఎల్.. అటు డిజిటల్, ఇటు టీవీలోనూ దూకుడు.. ఏకంగా ఎన్ని కోట్లంటే?



ప్రస్తుత సీజన్ ఉత్కంఠభరితమైన మలుపులు తిరుగుతుండటంతో వీక్షకుల సంఖ్య భారీగా పెరుగుతోంది. అధికారిక ప్రసారకర్త వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఏడాది ఐపీఎల్ మొత్తం 110 కోట్ల మందికి పైగా చేరువయ్యింది. ఇది లీగ్ చరిత్రలోనే అత్యధికం కావడం విశేషం. టెలివిజన్ ప్రసారాలు తన సత్తా చాటుకుంటూ 50 కోట్ల మంది వీక్షకుల దిశగా సాగుతుండగా, డిజిటల్ వ్యూస్ టైం 7 శాతం పెరిగింది. ముఖ్యంగా కనెక్టెడ్ టీవీ (సి.టి.వి) విభాగంలో 25 శాతం వృద్ధి కనిపించడం గమనార్హం.ప్రాంతీయ భాషల ప్రభంజనం..
ఈసారి ఐపీఎల్ ప్రసారాల్లో ప్రాంతీయ భాషల వాటా గణనీయంగా పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే ప్రాంతీయ భాషల్లో మ్యాచ్‌లను వీక్షించే సమయం 42 శాతం పెరగడం విశేషం. తెలుగు, తమిళం, కన్నడ వంటి భాషల్లో విశ్లేషణలు అభిమానులను మరింతగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతి మ్యాచ్‌లోనూ యువ ఆటగాళ్ల మెరుపులు, అనుజ్ఞత కలిగిన సీనియర్ల పోరాటం ప్రేక్షకులను టీవీలకు, మొబైల్ ఫోన్లకు కట్టిపడేస్తున్నాయి.నూతన ఆవిష్కరణలు, ప్రకటనలు..ప్రసారకర్తలు ప్రవేశపెట్టిన 'ఛాంపియన్స్ వాలీ ఫీడ్' వంటి నూతన ప్రయోగాలు బాగా క్లిక్ అయ్యాయి. సురేష్ రైనా, వీరేందర్ సెహ్వాగ్, హర్భజన్ సింగ్ వంటి మాజీ దిగ్గజాలు తమ అనుభవాలను పంచుకోవడం, మ్యాచ్ ఫలితాలను ముందే అంచనా వేయడం ప్రెక్షసింగ్ వంటి మాజీ దిగ్గజాలు తమ అనుభవం కులకు సరికొత్త అనుభూతిని ఇస్తోంది. దీనివల్ల ప్రకటనకర్తల సంఖ్య కూడా భారీగా పెరిగింది. ఈ సీజన్‌లో సుమారు 125 కొత్త సంస్థలు ఐపీఎల్‌తో జతకట్టాయి. డిజిటల్‌లో 22, టీవీలో 16 ప్రకటనలు చేరాయి.ముగింపు దశలో పెరిగిన ఉత్కంఠ..లీగ్ దశ ముగింపునకు వస్తుండటంతో ప్లే-ఆఫ్ స్థానాల కోసం జట్ల మధ్య పోటీ తీవ్రమైంది. ప్రతి మ్యాచ్ నిర్ణయాత్మకంగా మారడంతో సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు. ఈ ఉత్కంఠే వీక్షకుల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. ముమ్ముందు రాబోయే కీలక మ్యాచ్‌లతో ఈ రికార్డులు మరిన్ని కొత్త శిఖరాలను చేరుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.




## వినూత్న వేడుకతో సంచలనం.

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు అత్యంత కీలకం. పంజాబ్ కింగ్స్‌ను అధిగమించి మొదటి నాలుగు స్థానాల్లోకి చేరాలంటే ఈ మ్యాచ్‌లో గెలవడం వారికి అనివార్యం. మరోవైపు, ఈ టోర్నీలో మిశ్రమ ఫలితాలతో కొనసాగుతున్న లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై జోరుకు అడ్డుకట్ట వేయాలని పట్టుదలతో బరిలోకి దిగింది. టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ ఏమాత్రం తడబాటు లేకుండా ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు.ఆకాష్ సింగ్ పంజా.. చెన్నై ఓపెనర్లు విలవిల..
చెన్నై ఇన్నింగ్స్ ప్రారంభించిన రుతురాజ్ గైక్వాడ్, సంజూ శాంసన్ జోడీపై భారీ అంచనాలు ఉన్నాయి. గైక్వాడ్ తనదైన శైలిలో కొన్ని ఆకర్షణీయమైన బౌండరీలతో ఇన్నింగ్స్‌ను వేగంగా ప్రారంభించాడు. అయితే, లక్నో యువ పేసర్ ఆకాష్ సింగ్ అద్భుతమైన బంతితో గైక్వాడ్‌ను బోల్తా కొట్టించాడు. షార్ట్ లెంగ్త్ బంతిని ఎదుర్కోవడంలో తడబడిన గైక్వాడ్, మిడ్-ఆన్‌లో ఉన్న నికోలస్ పూరన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ వెంటనే మరో కీలక బ్యాటర్ సంజూ శాంసన్‌ను కూడా ఆకాష్ పెవిలియన్ పంపడంతో చెన్నై ఆత్మరక్షణలో పడింది.ఏమిటీ 'పర్చీ' వేడుక?వికెట్ తీసిన అనంతరం ఆకాష్ సింగ్ ప్రదర్శించిన హావభావాలు మైదానంలో సెగలు పుట్టించాయి. వికెట్ పడగానే తన జేబులో నుంచి ఒక చిన్న కాగితం ముక్కను (చిట్) బయటకు తీసి బ్యాటర్లకు చూపిస్తూ సంబరాలు చేసుకున్నాడు. ఆ కాగితంపై "అక్కీ ఆన్ ఫైర్ -- టీ20 ఆటలో వికెట్లు ఎలా తీయాలో ఆకాష్‌కు తెలుసు" అని రాసి ఉంది. గైక్వాడ్ అవుట్ అయినప్పుడు మొదటిసారి ఈ విధంగా చేసిన ఆకాష్, శాంసన్ వికెట్ తీసినప్పుడు కూడా అదే వేడుకను పునరావృతం చేస్తూ చెన్నై ఓపెనర్లను ఎగతాళి చేశాడు.ఈ వినూత్న వేడుక ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆకాష్ సింగ్ ఈ దూకుడు లక్నో శిబిరంలో ఉత్సాహాన్ని నింపగా, చెన్నై అభిమానులకు మాత్రం ఆగ్రహం తెప్పించింది. ఏది ఏమైనా, కీలక మ్యాచ్‌లో ఇద్దరు అగ్రశ్రేణి బ్యాటర్లను తక్కువ పరుగులకే పరిమితం చేసి ఆకాష్ సింగ్ లక్నో జట్టుకు గట్టి పునాది వేశాడు.



## చెన్నై ప్లేఆఫ్ ఆశలకు గండి!



ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్న వేళ టోర్నమెంట్‌లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. లీగ్‌లో భాగంగా జరిగిన 59వ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ (రూూ+) జట్టు చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ)పై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో లక్నో ఈ సీజన్‌లో తమ నాలుగో విజయాన్ని నమోదు చేసుకోగా, చెన్నై సూపర్ కింగ్స్‌కు మాత్రం ఈ ఓటమి కోలుకోలేని దెబ్బ తీసింది. ఈ పరాజయంతో చెన్నై ప్లేఆఫ్ రేసులో తీవ్రంగా వెనుకబడింది.టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో గౌరవప్రదమైన స్కోరు సాధించినప్పటికీ, ఆ పరుగులను కాపాడుకోవడంలో బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. 200లకు పైగా ఉన్న భారీ లక్ష్యాన్ని సైతం లక్నో బ్యాటర్లు చాలా సులువుగా ఛేదించారు. లక్నో ఓపెనర్లు పవర్‌ప్లేలోనే చెన్నై బౌలర్లపై విరుచుకుపడి బలమైన పునాది వేశారు. మిడిలార్డర్ బ్యాటర్లు కూడా బాధ్యతాయుతంగా రాణించడంతో, లక్నో కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి, ఇంకా కొన్ని బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది.చెన్నై బౌలింగ్ విభాగం ఈ మ్యాచ్‌లో ఏమాత్రం ప్రభావం చూపలేకపోయింది. కీలక సమయాల్లో వికెట్లు తీయడంలో విఫలమవ్వడమే కాకుండా, భారీగా పరుగులు సమర్పించుకుంది. పిచ్ నుంచి బౌలర్లకు ఎటువంటి సహకారం లభించలేదు, దీనికి తోడు లక్నో బ్యాటర్ల అద్భుతమైన టైమింగ్ చెన్నైని ఆత్మరక్షణలో పడేసింది.ఈ మ్యాచ్ ఫలితం పాయింట్ల పట్టికలో కీలక మార్పులకు కారణమైంది. ఈ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు ఇది నాలుగో విజయం మాత్రమే అయినప్పటికీ, టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లలో పరువు నిలుపుకోవడానికి ఈ గెలుపు వారికి ఎంతో బూస్ట్‌నిచ్చింది.మరోవైపు, ప్లేఆఫ్స్ చేరాలంటే ఖచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఓడిపోవడం ఆ జట్టు అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. రన్ రేట్ దెబ్బతినడంతో పాటు, ఇతర జట్ల గెలుపోటములపై ఆధారపడాల్సిన పరిస్థితి చెన్నైకి ఏర్పడింది. రాబోయే మ్యాచ్‌ల్లో చెన్నై అద్భుతాలు తప్ప ప్లేఆఫ్ చేరడం కష్టంగా మారింది.

## బంగారం కొనాలనుకుంటున్నారా..?





లో కాస్ట్ జువీ× అని ఎడాపెడా కొనేస్తున్నారా? అవి ఎలా నష్టం చేస్తాయో తెలుసుకోండి!
నెలకు కేవలం రూ.2,999 జువీ× అనే ప్రకటనలు ఇప్పుడు ప్రతి ఈ-కామర్స్ వెబ్‌సైట్, మొబైల్ షోరూమ్, ఎలక్ట్రానిక్స్ స్టోర్‌లో కనిపిస్తున్నాయి. పైకి చూస్తే ఇవి చాలా సులభమైన చెల్లింపు విధానంలా అనిపిస్తాయి. కానీ ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లో కాస్ట్ జువీ×లు ఎప్పుడూ తక్కువ ఖర్చే అని అనుకోవడం పొరపాటే. చాలా జీరో ఇంటరెస్ట్ జువీ× పథకాలలో వడ్డీ ప్రత్యక్షంగా కనిపించకపోయినా, ఆ ఖర్చు ఉత్పత్తి ధరలోనే కలిపి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో నగదు చెల్లిస్తే లభించే డిస్కౌంట్ లేదా క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలు జువీ× ఎంపికతో కోల్పోతారు. ఉదాహరణకు రూ.50 వేల ఫోన్‌ను ఒకేసారి చెల్లిస్తే రూ.45 వేలకు దొరికే అవకాశం ఉన్నా, జువీ× తీసుకుంటే పూర్తి ధర చెల్లించాల్సి రావచ్చు.



ఇక ప్రాసెసింగ్ ఫీజులు, +ూ, డాక్యుమెంటేషన్ ఛార్జీలు వంటి అదనపు ఖర్చులు కూడా వినియోగదారులపై పడతాయి. ఒక్కోసారి ఇవి చిన్న మొత్తాలుగా కనిపించినప్పటికీ, తరచుగా జువీ×లు వాడేవారికి పెద్ద భారం అవుతాయి. ఆర్థిక నిపుణులు చెబుతున్న మరో కీలక అంశం మానసిక ఖర్చు భ్రమ. నెలకు కొన్ని వేల రూపాయలు మాత్రమే చెల్లించాల్సి రావడంతో, అసలు ఉత్పత్తి ధర పెద్దదైనా కొనుగోలు చేయడం సులభంగా అనిపిస్తుంది. దీంతో అవసరం లేని ఖరీదైన వస్తువులను కూడా ప్రజలు కొనుగోలు చేసే ప్రమాదం పెరుగుతోంది.అదే సమయంలో ఒకటి కంటే ఎక్కువ జువీ×లు తీసుకోవడం వల్ల నెలవారీ ఆర్థిక ఒత్తిడి పెరుగుతుంది. మొబైల్, ల్యాప్‌టాప్, టీవీ, గృహోపకరణాలు అన్నీ జువీ×లపై ఉంటే ఆదాయంలో పెద్ద భాగం ముందుగానే బంధించబడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో ఇది సమస్యగా మారొచ్చు. ఇంకా అధిక జువీ×లు వ్యక్తి క్రెడిట్ ప్రొఫైల్‌పై కూడా ప్రభావం చూపుతాయి. భవిష్యత్తులో గృహ రుణాలు లేదా పెద్ద లోన్లు తీసుకునే సమయంలో బ్యాంకులు దీనిని రిస్క్‌గా పరిగణించే అవకాశం ఉంటుంది.అయితే అవసరమైన కొనుగోళ్ల కోసం జువీ×లు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నగదు ప్రవాహాన్ని కాపాడుకోవాలనుకునే వారికి ఇది ఉపయుక్తం. కానీ "జువీ× వల్ల వస్తువు చవక అవుతుందా? లేక కేవలం చెల్లింపును వాయిదా వేస్తుందా?" అనే ప్రశ్నను ముందుగా ఆలోచించాలని సూచిస్తున్నారు.

## లో కాస్ట్ EMI అని ఎడాపెడా కొనేస్తున్నారా? అవి ఎలా నష్టం చేస్తాయో తెలుసుకోండి!




నెలకు కేవలం రూ.2,999 జువీ× అనే ప్రకటనలు ఇప్పుడు ప్రతి ఈ-కామర్స్ వెబ్‌సైట్, మొబైల్ షోరూమ్, ఎలక్ట్రానిక్స్ స్టోర్‌లో కనిపిస్తున్నాయి. పైకి చూస్తే ఇవి చాలా సులభమైన చెల్లింపు విధానంలా అనిపిస్తాయి. కానీ ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లో కాస్ట్ జువీ×లు ఎప్పుడూ తక్కువ ఖర్చే అని అనుకోవడం పొరపాటే. చాలా జీరో ఇంటరెస్ట్ EMI పథకాలలో వడ్డీ ప్రత్యక్షంగా కనిపించకపోయినా, ఆ ఖర్చు ఉత్పత్తి ధరలోనే కలిపి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో నగదు చెల్లిస్తే లభించే డిస్కౌంట్ లేదా క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలు EMI ఎంపికతో కోల్పోతారు. ఉదాహరణకు రూ.50 వేల ఫోన్‌ను ఒకేసారి చెల్లిస్తే రూ.45 వేలకు దొరికే అవకాశం ఉన్నా, EMI తీసుకుంటే పూర్తి ధర చెల్లించాల్సి రావచ్చు.ఇక ప్రాసెసింగ్ ఫీజులు, +ూ, డాక్యుమెంటేషన్ ఛార్జీలు వంటి అదనపు ఖర్చులు కూడా వినియోగదారులపై పడతాయి. ఒక్కోసారి ఇవి చిన్న మొత్తాలుగా కనిపించినప్పటికీ, తరచుగా EMI వాడేవారికి పెద్ద భారం అవుతాయి. ఆర్థిక నిపుణులు చెబుతున్న మరో కీలక అంశం మానసిక ఖర్చు భ్రమ. నెలకు కొన్ని వేల రూపాయలు మాత్రమే చెల్లించాల్సి రావడంతో, అసలు ఉత్పత్తి ధర పెద్దదైనా కొనుగోలు చేయడం సులభంగా అనిపిస్తుంది. దీంతో అవసరం లేని ఖరీదైన వస్తువులను కూడా ప్రజలు కొనుగోలు చేసే ప్రమాదం పెరుగుతోంది.అదే సమయంలో ఒకటి కంటే ఎక్కువ EMI తీసుకోవడం వల్ల నెలవారీ ఆర్థిక ఒత్తిడి పెరుగుతుంది. మొబైల్, ల్యాప్‌టాప్, టీవీ, గృహోపకరణాలు అన్నీ EMI ఉంటే ఆదాయంలో పెద్ద భాగం ముందుగానే బంధించబడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో ఇది సమస్యగా మారొచ్చు. ఇంకా అధిక జువీ×లు వ్యక్తి క్రెడిట్ ప్రొఫైల్‌పై కూడా ప్రభావం చూపుతాయి. భవిష్యత్తులో గృహ రుణాలు లేదా పెద్ద లోన్లు తీసుకునే సమయంలో బ్యాంకులు దీనిని రిస్క్‌గా పరిగణించే అవకాశం ఉంటుంది.అయితే అవసరమైన కొనుగోళ్ల కోసం జువీ×లు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నగదు ప్రవాహాన్ని కాపాడుకోవాలనుకునే వారికి ఇది ఉపయుక్తం. కానీ "జువీ× వల్ల వస్తువు చవక అవుతుందా? లేక కేవలం చెల్లింపును వాయిదా వేస్తుందా?" అనే ప్రశ్నను ముందుగా ఆలోచించాలని సూచిస్తున్నారు.

## రూ.2.26 కోట్లు రావాలంటే.. ఏ వయసు నుంచి, ఎంత పెట్టుబడి పెట్టాలి?



చిన్న వయస్సులోనే పొదుపు ప్రారంభిస్తే, చక్రవడ్డీ శక్తి ఎంత పెద్ద సంపదను సృష్టించగలదో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (ూూఖీ) మరోసారి నిరూపిస్తోంది. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సు నుంచే ప్రతి సంవత్సరం రూ.1.5 లక్షలు క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే, పదవీ విరమణ సమయానికి కోట్ల రూపాయల పన్ను రహిత నిధిని నిర్మించుకోవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం =దీ× వడ్డీ రేట్ల కోతల నేపథ్యంలో బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై రాబడులు తగ్గుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ూూఖీపై లభిస్తున్న 7.1 శాతం పన్ను రహిత వడ్డీ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది.ప్రభుత్వం త్రైమాసికాల వారీగా ఈ వడ్డీ రేటును సమీక్షిస్తుంది.ూూఖీ ఖాతాకు 15 ఏళ్ల లాక్-ఇన్ పీరియడ్ ఉండగా, తరువాత 5 సంవత్సరాల చొప్పున పొడిగించుకునే అవకాశం ఉంది. ఒక వ్యక్తి 25 ఏళ్ల వయస్సు నుంచి 60 ఏళ్ల వరకు ప్రతి సంవత్సరం రూ.1.5 లక్షలు పెట్టుబడి పెడితే, మొత్తం పెట్టుబడి రూ.52.5 లక్షలు అవుతుంది. ప్రస్తుత 7.1 శాతం వడ్డీ రేటు ప్రకారం, సుమారు రూ.1.74 కోట్ల వడ్డీ లభించి, మొత్తం నిధి రూ.2.26 కోట్లకు చేరే అవకాశం ఉంది. ఈ మొత్తం పూర్తిగా పన్ను రహితం కావడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.అలాగే 15 సంవత్సరాలు నిరంతరంగా పెట్టుబడి పెడితే 40 ఏళ్ల వయస్సుకే సుమారు రూ.40 .68 లక్షలు కూడబెట్టుకోవచ్చు. ఇందులో రూ.22.5 లక్షలు పెట్టుబడి కాగా, రూ.18.18 లక్షలు వడ్డీ రూపంలో లభిస్తాయి. అదే 50 ఏళ్ల వరకు కొనసాగిస్తే, మొత్తం నిధి రూ.1.03 కోట్లకు పెరిగే అవకాశం ఉంది. పీపీఎఫ్‌ను సురక్షిత పెట్టుబడిగా భావించడానికి ప్రధాన కారణం ఇది మార్కెట్ ఒడిదుడుకులకు లోబడకపోవడమే. స్టాక్ మార్కెట్‌ల మాదిరిగా ప్రమాదం లేకుండా స్థిరమైన రాబడిని అందిస్తుంది. ముఖ్యంగా పదవీ విరమణ ప్రణాళిక



## చూసుకోవాలి కదమ్మా..! స్పిరిట్ నుంచి ప్రభాస్ లుక్ లీక్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా క్రేజీ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న చిత్రం స్పిరిట్. ఈ ప్రాజెక్ట్ అప్‌డేట్స్ కోసం ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ప్రీ లుక్ పోస్టర్ అందరిని ఆకట్టుకుంది.రెబల్ స్టార్ ప్రభాస్ సినిమాల కోసం ఆయన అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. చివరిగా ప్రభాస్ రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మారుతి దర్శకత్వంలో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను దారుణంగా నిరాశపరిచింది. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా పై రెబల్ స్టార్ అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. కానీ సినిమా విడుదల తర్వాత అభిమానుల అంచనాలను అందుకోలేకపోయింది. కేవలం ప్రభాస్ వింటేజ్ లుక్ ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు ప్రభాస్. స్పిరిట్ అనే పవర్ ఫుల్ టైటిల్ తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ కు జోడీగా తృప్తి దిమ్రి నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ప్రీ లుక్ పోస్టర్ తెగ వైరల్ అయ్యింది.ఈ సినిమా షూటింగ్ సైలెంట్ గా కానిచ్చేస్తున్నారు దర్శకుడు సందీప్ రెడ్డి వంగ. చేసిన మూడు సినిమాలతోనే ఇండస్ట్రీలో తోప్ దర్శకుడిగా మారిపోయాడు సందీప్. అర్జున్ రెడ్డి సినిమాతో దర్శకుడిగా తొలి విజయాన్ని అందుకున్నాడు. అదే సినిమాను హిందీలో కబీర్ సింగ్ టైటిల్ తో తెరకెక్కించి అక్కడ కూడా భారీ హిట్ అందుకున్నాడు. ఆ తర్వాత యానిమల్ సినిమాతో బాలీవుడ్ ను షేక్ చేశాడు. తెలుగు, హిందీ భాషల్లో విడుదలైన యానిమల్ సంచలన విజయాన్ని అందుకుంది. ఇక ఇప్పుడు స్పిరిట్ తో రానున్నాడు.

సందీప్ రెడ్డి, ప్రభాస్ కాంబినేషన్ లో సినిమా ఎలా ఉంటుందా అని అభిమానులంతా వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా స్పిరిట్ సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీక్ అయ్యిందంటూ సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు వైరల్ అవుతున్నాయి. . పంచకట్టులో ప్రభాస్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. పంచెకట్టులో, చేతిలో గన్ పట్టుకుని స్టైలిష్‌గా ఉన్న ప్రభాస్ ఫోటో చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ప్రభాస్ లుక్ లో నిజం లేదని తెలుస్తుంది. ఆ ఫోటో ఏఐ ద్వారా చేసిందని తెలుస్తుంది. ప్రభాస్ లుక్ లీక్ అనగానే ఫ్యాన్స్ చాలా మంది దాని పై ఆరా తీశారు. దాంతో అసలు విషయం బయటకొన్ని ఫోటోలు వైరల్ అవుతున్నాయి. . పంచకట్టులో ప్రభాస్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతు పడింది. ఈ ఫోటోలో ప్రభాస్ వెనక ఉన్న ఓ వ్యక్తి తల భాగం ముందుకి, మిగతాది వెనక్కి ఉండటంతో ఫ్యాన్స్ ఈజీగా కనిపెట్టేశారు. ఏఐ ఫోటో అయినప్పటికీ ప్రభాస్ ఫ్యాన్స్ మాత్రం పండగ చేసుకుంటున్నారు.. ఈ లుక్ గాని పడితే థియేటర్స్ తగలబడిపోవడం ఖాయం అంటున్నారు రెబల్ స్టార్ ఫ్యాన్స్..

నటి సదా ఓ ఇంటర్వ్యూలో తన 20 ఏళ్ల సినీ ప్రస్థానం, కెరీర్ ఎదుగుదల, సవాళ్లు, వ్యక్తిగత అభిప్రాయాలపై ఆసక్తికర విషయాలను మాట్లాడారు. తెలుగు సినీ పరిశ్రమలో తన సుదీర్ఘ ప్రయాణం గురించి, ప్రేక్షకులతో తనకున్న బంధం గురించి ఆమె ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సదా మాట్లాడుతూ తన 20 ఏళ్ల సినీ ప్రస్థానంలో తక్కువ సినిమాలు చేసినప్పటికీ, జయం, అపరిచితుడు, నితిన్, ఉదయ్ కిరణ్ వంటి నటులతో చేసిన చిత్రాలు ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యాయని సదా అన్నారు.తన ప్రతిభకు తగిన గుర్తింపు రాలేదని ప్రేక్షకులు తరచుగా భావిస్తుంటారని, ఈ ప్రశ్నలకు సమాధానం తన వద్ద కూడా లేదని, కొన్ని విషయాలు మన నియంత్రణలో ఉండవని ఆమె అభిప్రాయపడ్డారు. జయం లాంటి పెద్ద హిట్ తర్వాత కూడా కెరీర్‌లో విరామం వచ్చిందని సదా గుర్తు చేసుకున్నారు. అవకాశాలు రాలేదని చెప్పలేనని, అవి తన వరకు చేరలేదని పేర్కొన్నారు. తాను ముంబైలో నివసించడం, అప్పట్లో సోషల్ మీడియా అంత బలంగా లేకపోవడం వల్ల ఇండస్ట్రీలో గాడ్‌ఫాదర్ లేని తనకు, మధ్యవర్తులపై ఆధారపడాల్సి వచ్చిందని వివరించారు.తన ప్రతిభకు తగిన గుర్తింపు రాలేదని ప్రేక్షకులు తరచుగా భావిస్తుంటారని, ఈ ప్రశ్నలకు సమాధానం తన వద్ద కూడా లేదని, కొన్ని విషయాలు మన నియంత్రణలో ఉండవని ఆమె అభిప్రాయపడ్డారు. జయం లాంటి పెద్ద హిట్ తర్వాత కూడా కెరీర్‌లో విరామం వచ్చిందని సదా గుర్తు చేసుకున్నారు. అవకాశాలు రాలేదని చెప్పలేనని, అవి తన వరకు చేరలేదని పేర్కొన్నారు. తాను ముంబైలో నివసించడం, అప్పట్లో సోషల్ మీడియా అంత బలంగా లేకపోవడం వల్ల ఇండస్ట్రీలో గాడ్‌ఫాదర్ లేని తనకు, మధ్యవర్తులపై ఆధారపడాల్సి వచ్చిందని వివరించారు.జయం తర్వాత తాను ఐటీ చదువులను కొనసాగించడానికి తిరిగి వెళ్ళినట్లు, సినిమా నేపథ్యం లేని తనకు నటన ఎంతవరకు విజయవంతమవుతుందో తెలియక అప్పట్లో కెరీర్‌ను నమ్మలేదని తెలిపింది. జయం లేదా అపరిచితుడు వంటి చిత్రాలు ఎంత పెద్ద విజయాలు సాధించాయో అప్పట్లో తనకు తెలియదని, ఈ విజయం తన జీవితంలో లేకపోతే తాను ఇక్కడ ఉండేదాన్ని కాదని ఆమె అన్నారు. తాను రెండు, మూడు సంవత్సరాలు సినిమాల నుండి అదృశ్యమైనప్పటికీ, తిరిగి వచ్చినప్పుడల్లా అదే ఆదరణ, ప్రేమ లభిస్తుందని సదా సంతోషంగా చెప్పారు.

జయం తర్వాత తాను ఐటీ చదువులను కొనసాగించడానికి తిరిగి వెళ్ళినట్లు, సినిమా నేపథ్యం లేని తనకు నటన ఎంతవరకు విజయవంతమవుతుందో తెలియక అప్పట్లో కెరీర్‌ను నమ్మలేదని తెలిపింది. జయం లేదా అపరిచితుడు వంటి చిత్రాలు ఎంత పెద్ద విజయాలు సాధించాయో అప్పట్లో తనకు తెలియదని, ఈ విజయం తన జీవితంలో లేకపోతే తాను ఇక్కడ ఉండేదాన్ని కాదని ఆమె అన్నారు. తాను రెండు, మూడు సంవత్సరాలు సినిమాల నుండి అదృశ్యమైనప్పటికీ, తిరిగి వచ్చినప్పుడల్లా అదే ఆదరణ, ప్రేమ లభిస్తుందని సదా సంతోషంగా

## ఆ సినిమాలో నటించి తప్పు చేశా.. ఇప్పటికీ బాధపడుతుంటా..!

సదా





## విజయ్‌తో తనను పోల్చడంపై రియాక్షైన పవన్ కల్యాణ్.. ఏమన్నారంటే?

తమిళనాడు ఎన్నికల్లో విజయం సాధించి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన టీవీకే పార్టీ అధినేత విజయ్‌తో తనను పోల్చుతూ సోషల్ మీడియాలో వస్తున్న కామెంట్స్‌పై జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. తమిళనాడు పరిస్థితులు వేరు ఏపీలో పరిస్థితులు వేరని తెలిపారు. అందరూ తనను వదిలేసినా పార్టీని ముందుకు తీసుకెళ్లానన్నారు. జనసేన లెఫ్ట్ వింగ్, రైట్ వింగ్ పార్టీ కాదు.. వివిధ పార్టీల సిద్ధాంతాల నుంచి మంచి అంశాలతో పార్టీని స్థాపించామనని పవన్‌కల్యాణ్ చెప్పుకొచ్చారు. 2008నుంచే పార్టీని ఎలానడపాలో ప్రణాళికలు వేసుకున్నాన్నారు. జనసేన అనేది పాతికేళ్లుగా తనలో రగిలిన ఆలోచన అన్నారు. సీఎం అయిపోవాలని, ఇంకేదో పదవులు అనుభవించాలనో తాను పార్టీ పెట్టలేదన్నారు. ఇతర రాష్ట్రాల్లో జనసేన ప్రచారం చేసిన చోట చీణూ అభ్యర్థులు గెలిచారన్నారు పవన్‌కల్యాణ్.మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం సందర్భంగా పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇవే కాకుండా పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికలు, కూటమి పార్టీల సమన్వయం వంటి కీలక అంశాలపై కూడా తరలిరావడం గొప్ప విషయమన్నారు.అలాగే, తన ఆరోగ్య పరిస్థితి గురించి కూడా పవన్ కల్యాణ్ కార్యకర్తలకు వివరించారు. గతంలో కరోనా సోకడం వల్ల వచ్చిన లంగ్ ఇన్ఫెక్షన్ అలాగే ఉండిపోయిందని.. రాజకీయ పర్యటనల్లో దుమ్ము, ధూళి వల్ల మరికొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తాయని చెప్పారు. పర్యటనల్లో అభిమానులు ప్రేమతో రెండు వైపులా చేతులు పట్టి లాగడం వల్ల భుజాల మధ్య గ్యాప్ పెరిగి కొంత ఇబ్బందిగా ఉందన్నారు. స్పైన్ సమస్య, ఇతర ఇబ్బందులు ఉన్నప్పటికీ.. కార్యకర్తలు, అభిమానుల ప్రార్థనల వల్ల తాను బాగున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## పిల్లల్ని కనడం కంటే కుక్కల్ని పెంచడం బెటర్.. ఈ హీరోయిన్ అంత మాటనేసిందేంటీ..!!



సినిమా ఇండస్ట్రీలో ప్రేమలు, పెళ్లిళ్ల గురించి చాలా మంది చాలా రకాలుగా మాట్లాడారు. ఇండస్ట్రీలో చాలా మంది పెళ్లి చేసుకోకుండా సింగిల్ గా ఉంటున్నారు. పెళ్లి చేసుకోవడం కంటే సింగిల్ గా ఉండటమే బెటర్ అంటున్నారు కొందరు ముద్దుగుమ్మలు. మరికొంతమంది పెళ్లి చేసుకోకుండా రిలేషన్స్‌లో ఉండటమే కరెక్ట్ అంటున్నారు మరికొంతమంది తారలు. ఇలా చాలా మంది ఉన్నారు ఇండస్ట్రీలో.. కొంతమంది హీరోయిన్ పెళ్లి చేసుకోకుండా పిల్లలను కనొచ్చు.. పిల్లలని కనడానికి పెళ్ళితోనే పని లేదు అని కొంతమంది హీరోయిన్స్ చేసిన కామెంట్స్ కూడా వైరల్ అయ్యాయి.. మొన్నామధ్య నిత్యామీనన్, అలాగే నటుడు సత్యరాజ్ కూతురు కూడా ఈవిధమైన కామెంట్లే చేసి వార్తల్లో నిలిచారు. అయితే తాజాగా ఓ నటి ఏకంగా పిల్లల్ని కనడం కంటే కుక్కల్ని పెంచుకోవడం బెటర్ అంటూ చెప్పి షాక్ ఇచ్చింది. కొంతమంది హీరోయిన్ పెళ్లి చేసుకోకుండా పిల్లలను కనొచ్చు.. పిల్లలని కనడానికి పెళ్ళితోనే పని లేదు అని కొంతమంది హీరోయిన్స్ చేసిన కామెంట్స్ కూడా వైరల్ అయ్యాయి.. మొన్నామధ్య నిత్యామీనన్, అలాగే నటుడు సత్యరాజ్ కూతురు కూడా ఈవిధమైన కామెంట్లే చేసి వార్తల్లో నిలిచారు. అయితే తాజాగా ఓ నటి ఏకంగా పిల్లల్ని కనడం కంటే కుక్కల్ని పెంచుకోవడం బెటర్ అంటూ చెప్పి షాక్ ఇచ్చింది.

ఆమె ఎవరో కాదు నటి షెఫాలీ షా ఇటీవల చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో మరియు పబ్లిక్ ఫోరమ్లలో చర్చనీయాంశమయ్యాయి. మాతృత్వం, పిల్లల పెంపకం మరియు పెంపుడు జంతువుల పట్ల ఆమెకు ఉన్న ప్రేమ గురించి ఆమె తన అభిప్రాయాలను చాలా నిర్మొహమాటంగా పంచుకున్నారు. పిల్లల కంటే కుక్కలు ఇచ్చే ప్రేమ చాలా స్వచ్ఛమైనది అని చెప్పుకొచ్చింది.ఆమె ఎవరో కాదు నటి షెఫాలీ షా ఇటీవల చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో మరియు పబ్లిక్ ఫోరమ్లలో చర్చనీయాంశమయ్యాయి. మాతృత్వం, పిల్లల పెంపకం మరియు పెంపుడు జంతువుల పట్ల ఆమెకు ఉన్న ప్రేమ గురించి ఆమె తన అభిప్రాయాలను చాలా నిర్మొహమాటంగా పంచుకున్నారు. పిల్లల కంటే కుక్కలు ఇచ్చే ప్రేమ చాలా స్వచ్ఛమైనది అని చెప్పుకొచ్చింది.పిల్లలు పెరుగుతున్న కొద్దీ వారిలో అంచనాలు, స్వతంత్ర భావాలు పెరుగుతాయి, కానీ కుక్కలు ఎప్పుడూ ఒకే రకమైన ప్రేమని, నమ్మకాన్ని చూపుతాయని ఆమె చెప్పుకొచ్చింది. మనం పిల్లల కోసం చాలా చేస్తాం, కానీ ఒకానొక సమయంలో వారు మనల్ని కాదనవచ్చు లేదా మన మాట వినకపోవచ్చు. ఇదే సహజం. కానీ కుక్కల విషయంలో అలాంటి ఫిర్యాదులు ఉండవు," అని ఆమె ఒక ఇంటర్వ్యూలో

## ఆ సినిమాకు అప్పుడే 4 కోట్ల కలెక్షన్స్



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు దర్శకుడు కె. రాఘవేంద్ర రావు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌లో అత్యంత కీలకమైన అడవి రాముడు చిత్రం గురించి, ఆనాటి సినీ వాతావరణం గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. జ్యోతి వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రాల తర్వాత, మాస్ కమర్షియల్ చిత్రం తీయాలనే ఆలోచనతో అడవి రాముడు వైపు మొగ్గు చూపినట్లు తెలిపారు. ఆ సినిమా అప్పట్లో వివరించారు. ఎన్టీఆర్ వంటి లెజెండరీ నటుడిని ఒక మాస్ పాత్రలో చూపించడానికి తానెలా ఆలోచించాడో రాఘవేంద్ర రావు వివరించారు. ఎన్టీఆర్ కనిపించగానే పూలు, హారతులు వేసే అభిమానుల మధ్య, ఏనుగుపై వస్తే ఎలా ఉంటుందనే ఆలోచనతో గజారోహణ సన్నివేశం రూపుదిద్దుకుందని చెప్పారు.అటవీ అధికారిగా కాకుండా, మొదట సాధారణ మనిషిగా వచ్చి అడవిలోని గిరిజనులతో కలిసి వారి గొప్పదనాన్ని తెలుసుకునే పాత్రను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. "కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు" అనే పాట సృష్టించి, తద్వారా గిరిజనుల ఆత్మవిశ్వాసాన్ని

Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangana - 509209, Publisher, Owner And Printer, Gundur Shyam ,
Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com Ph 9441946907